


2018 సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్‌ను కట్ చేస్తున్న ఎస్పీ చందనా దీప్తి, పోలీసు అధికారులు 5 లో

ఎస్పీ కార్యాలయంలో కొత్త సంవత్సర వేడుకలు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మెదక్

20

మంగళవారం 2 జనవరి 2018

రూ 12 కోట్లు తాగేశారు

- మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో భారీగా మద్యం విక్రయాలు
- గతేడాది సుమారు రూ.10 కోట్ల మద్యం అమ్మకం
- ఈసారి సుమారు రూ.12 కోట్ల మేర తాగిన మందుబాబులు
- ధరలు పెరిగినా కొనుగోలుకు జంకని వైనం
- చికెన్ విక్రయాలకూ ఫుల్ డిమాండ్
- ఆదివారం సాయంత్రానికే మాంసపు దుకాణాల మూత
- కోటి రూపాయల మేర విక్రయం
- 'కొత్త' వేడుకలను భారీగా జరుపుకున్న యువత

పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరాన్ని స్వాగతం పలుకుతూ యువత భారీగా వేడుకలు చేసుకున్నారు. కేక్‌లను కట్ చేస్తూ, టపాసులను పేలుస్తూ.. తెగ తాగేశారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో సుమారు 12 కోట్ల రూపాయల మద్యం విక్రయించినట్టు ఐఎంఎల్ డిపో అధికారులు పేర్కొన్నారు. గతేడాది సుమారు రూ.10 కోట్ల మద్యం అమ్మడయినట్టు తెలిపారు. ఈసారి రెండు జిల్లాల్లో కోటిన్నర రూపాయల మద్యాన్ని అదనంగా తాగేశారు. ఇక మందుతో పాటు విందులో చికెన్‌నూ లాగించేశారు. మెదక్ జిల్లాలో సుమారు కోటి రూపాయల చికెన్ విక్రయించినట్టు వ్యాపారులు పేర్కొంటున్నారు. రెండో రోజు సోమవారం కూడా సెలవు కావడంతో మద్యం, చికెన్ విక్రయాలు జోరుగా సాగాయి.

5







భక్తులతో కిటకిటలాడుతున్న మెదక్ చర్చి



భక్తులతో కిక్కిరిసిన ఏడుపాయల ముఖద్వారం

కొత్త ఉత్సాహం

- నూతన సంవత్సరానికి ఘన స్వాగతం
- జిల్లా అంతటా వెల్లివిరిసిన భక్తిభావం
- ఉదయం నుంచే ఆలయాల వద్ద బారులు తీరిన భక్తులు

జిల్లా అంతటా కొత్త సంవత్సరం సందడి నెలకొన్నది. సోమవారం ఉదయం నుంచే ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మెదక్ పట్టణంలోని సీఎస్ఐ చర్చి, ఏడుపాయలలోని వనదుర్గమ్మ ఆలయంతోపాటు పట్టణాల్లోని ఆలయాలకు ప్రజలు భారీగా తరలివచ్చారు. కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో గడపాలని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్నేహితులు, బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సెంటర్ స్ప్రెడ్‌లో

విష్ హ్యాపీ న్యూ ఇయర్ సర్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉప సభాపతి పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు సోమవారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం అందరినీ ఆప్యాయంగా పలకించారు.



చీపుర్లతో గ్రామీణులకు ఉపాధి

- అడవుల్లోనే రోజంతా పుల్లల సేకరణ
- పట్టణాల్లో విక్రయాలు
- ఐదు పదులు దాటిన వారికి ఆసరా

మెదక్ రూరల్: ప్రతి ఇంటా రోజు నాట్యమాడే చీపుర్ల గ్రామీణ మహిళలు ఉపాధి పొంది ఆదర్శంగా నిలుస్తున్నారు. అటవీ ప్రాంతాలకు సమీప గ్రామాల్లో ఉండే మహిళలు చీపురు పుల్లలను సేకరించి విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. మెదక్, హవేళిఘణాపూర్ మండలాల్లో ఐదు పదుల వయస్సు పైబడిన కొందరు మహిళలు రోజంతా చీపురు పుల్లలను ఏరుతారు. ఈ పుల్లలు అటవీ ప్రాంతాల్లో అధికంగా లభిస్తాయి. అటవీ పరివాహక ప్రాంతాల్లో వీటిపై ఆధారపడి ఉపాధి పొందే కుటుంబాలు అధికంగానే ఉంటాయి. గతంలో వ్యవసాయ పనులు సాగని రోజుల్లో వీటిని సేకరించేవారు. కానీ కొబ్బరి చీపుర్లు, ప్లాస్టిక్ చీపుర్లు వచ్చిన తర్వాత పట్టణ ప్రాంతాల్లో చీపుర్లకు అంతగా డిమాండ్ లేదు. కొంత కాలంగా కొనుగోలు చేసే వారు కరువయ్యారు. కానీ ఇటీవల మళ్లీ చీపుర్ల వినియోగం పెరిగింది. దీంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు రోజంతా పుల్లలను సేకరించి, వాటికి ఉన్న చిన్న కొమ్మలను తొలగించి ఇంటి వద్ద ఎండలో ఆరబెడతారు. ఎండిన తర్వాత వాటిని కట్టలుగా కట్టి పట్టణాల్లో దుకాణాల్లో విక్రయిస్తారు. ఒక చీపురు కట్ట ధర హోల్‌సెల్‌గా రూ. 10కి విక్రయిస్తారు. వాటిని వ్యాపారులు కొంత ఎక్కువ మొత్తానికి విక్రయిస్తారు. దీంతో అటు మహిళలతో పాటు ఇటు వ్యాపారులకు కూడా లాభసాటిగా మారుతోంది. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వృద్ధాప్యంలో ఉన్న మహిళలు చీపురు పుల్లలు సేకరించి తక్కువ శ్రమతో ఉపాధి పొందుతున్నారు.



మల్కాపూర్ అడవిలో పుల్లల కట్టలు సిద్ధం చేస్తున్న ఎల్లమ్మ



పుల్లలు ఏరుతున్న ఎల్లమ్మ



రోజుకు నాలుగు కట్టలు సేకరిస్తా

ఇంట్లో ఖాళీగా ఉండడం కంటే అడవీలోకెళ్లి చీపురు పుల్లలు తీసుకొస్తే పైసలు వస్తాయని పుల్లల కోసం వెళ్తున్నా. ఇంట్లో వాడడానికీ చీపురు కట్టలు కావాలి. వాటితో పాటు మరో నాలుగు కట్టలు ఎక్కువగా సేకరిస్తు కొంత డబ్బు కూడా వస్తుంది. అందుకే అడవిలో పుల్లలు ఏరుతున్నా.

– ఎల్లమ్మ, తిమ్మానగర్

పొలం పనులు లేనప్పుడే అడవికి వస్తాం

పొలం పనులు లేకుంటే ఏ పనీ దొరకదు. అందుకే పక్కనే ఉన్నన అడవిలోకెళ్లి పుల్లలు తీసుకొస్తున్నాం. రోజుకు నాలుగు కట్టల చొప్పున చీపురు పుల్లలు సేకరిస్తాం. ఇలా 50 వరకు జమ చేసి పట్నం వెళ్లి అమ్ముతాము.

– మాణెమ్మ, తిమ్మాగనర్



ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి

'సింగూరు'కు పర్యాటకుల తాకిడి

పుల్‌కల్, జనవరి 1: వరుసగా రెండు రోజులు ఆది, సోమవారాలు సెలవులు రావడంతో సింగూరు ప్రాజెక్టుకు పర్యాటకుల తాకిడి పెరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ప్రాజెక్టు పరిసరాలు కిటకిటలాడాయి. టూరిస్టు వాహనాలు, కార్లు, జీపులు, ద్విచక్ర వాహనాలతో ప్రాజెక్టు పరిసర ప్రాంతం రద్దీగా మారింది. ఇటీవల ప్రాజెక్టులో నీళ్లను దిగువకు తరలించడంతో నీటి మట్టం సగానికి పడిపోయింది. దీంతో పర్యాటకులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. టూరిజం పార్కు వరదల తాకిడికి గతేడాది ధ్వంసం కావడంతో పార్కు పరిసరాలు చెత్తా, చెదారంతో నిండిపోయాయి. పార్కులో కాసేపు కూర్చొని చల్లని గాలులను ఆస్వాధించాలనుకున్న పర్యాటకులు నిరాశకు గురయ్యారు.



సెల్ఫీ దిగుతున్న యువకులు

ఒత్తిడి నివారణ మార్గం.. ధ్యానం

- ఆరోగ్య పరిరక్షణపై పెరిగిన దృష్టి
- నర్సాపూర్‌లో ఉచిత ధ్యానం, మోగ శిక్షణ
- హాజరవుతున్న వందలాదిమంది

నర్సాపూర్: ఒకప్పుడు ధ్యానం, యోగపై సామాన్య ప్రజలు అంతగా ఆసక్తి చూపేవారు కాదు. కాలనుగుణంగా మానవ జీవనంలో పని ఒత్తిడి పెరగడంతో పాటు ఉరుకులు, పరుగుల జీవనం వల్ల అధికశాతం ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో గతంలో పట్టణ ప్రజలకే పరితమైన ధ్యానం, యోగాను ఇప్పుడు గ్రామీణ ప్రజలు కూడా ఆధరిస్తున్నారు. యోగా నేర్చుకోవడానికి ఎంతగానో ఆసక్తి చూపుతున్నారు. దీంతో యోగ, ధ్యానం శిక్షణ ఇచ్చే వారికి ప్రస్తుతం ప్రాధాన్యం పెరిగింది. నర్సాపూర్‌లో కొన్ని నెలలుగా భిక్షమయ్య నేతృత్వంలో ఉచితంగా ధ్యాన, యోగ శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణకు పట్టణానికి చెందిన వందలాది మంది హాజరవుతుండడం విశేషం. ముఖ్యంగా మహిళలే ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. మారిన పరిస్థితుల వల్ల అధిక శాతం ప్రజలు మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. ధ్యానం, యోగ వల్ల ఈ వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చని పలువురి సూచనలతో నర్సాపూర్‌లో ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. పైగా ప్రస్తుతం మనం తీసుకునే అహారం కూడా ఎన్నో రోగాలకు దారి తీస్తున్నది. మైగ్రేన్, తలనొప్పి, అలర్జి, సైనస్, కీళ్లనొప్పులు, థైరాయిడ్, నరాల బలహీనత తదితర వాటిని కూడా యోగతో తగ్గుతాయని పలువురు యోగా నిపుణులు తెలుపుతున్నారు. దీంతో యోగా శిక్షణ పొందడానికి చాల మంది ఆసక్తి చూపుతున్నారు. దీంతో కేవలం ఒక్క బ్యాచ్ వస్తే చాలనుకున్న భిక్షమయ్య వందలాది మంది యోగ, ధ్యానం నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతుండటంతో ఇప్పటికీ మూడు బ్యాచ్‌లు పూర్తి చేసి నాలుగో బ్యాచ్‌ను ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో ఎస్ఐ వెంకట్‌రాజ్‌గౌడ్, సర్పంచ్ వెంకటరమణారావుతో పాటు పలువురు పాల్గొన్నారు. ఒక్కో బ్యాచ్ పదిరోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఉదయం 5గంటల నుంచి 7గంటల వరకు ఉదయం, సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకు బ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ఉచితంగా శిక్షణనివ్వడంతో వందలాది మంది వస్తుండడంతో ఆధరణ లభిస్తోంది. యోగా, ధ్యానం వల్ల అనేక ప్రయోజనాలున్నాయని భిక్షమయ్య పేర్కొన్నారు.



శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ, సర్పంచ్(ఫైల్)





శిక్షణ తరగతుల్లో పాల్గొన్న మహిళలు, ధ్యానం ప్రయోజనాలను వివరిస్తున్న భిక్షమయ్య

శ్మశానవాటిక పనుల్లో ఘర్షణ

» ఇరువర్గాలపై కేసు నమోదు

చిన్నకోడూరు, జనవరి 1: మండలంలోని రామంచలో ప్రభుత్వ శ్మశానవాటిక పనుల విషయంపై సర్పంచ్ భర్త, ఎంపీటీసీ భర్త గొడవపడిన విషయంలో ఇరువర్గాలపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. సర్పంచ్ భర్త దత్తు, ఎంపీటీసీ భర్త వెంకటేశ్వర్లు శ్మశానవాటిక పనుల గొడవ ఘర్షణకు దారితీసింది. దీంతో ఎంపీటీసీ భర్త వెంకటేశ్వర్లు, అతని కొడుకు విక్రమాదిత్యపై సర్పంచ్ భర్త దత్తు, అతని బావమరిది దాడికి పాల్పడ్డారు. దీంతో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయగా ఇరువర్గాలపై పోలీసులు కేసు నమోదు చేశారు.

దాడికి పాల్పడిన వారిపై కేసు

చిన్నకోడూరు, జనవరి 1: చిన్నకోడూర్ మండలం చంద్లాపూర్‌లో ఓ ఇంటిపై దాడి చేసి, వస్తువులు చిందరవందరగా చేసిన ఘటనలో 14 మందిపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన కాసర్ల లింగారెడ్డి కిరాణా షాప్ వద్దకు ఆదివారం రాత్రి అదే గ్రామానికి చెందిన ఎర్రాజు చిరంజీవి, కొమ్ముగళ్ళ ప్రసాద్ వెళ్లి ఉద్దెరకు సామగ్రి అడిగారు. లింగారెడ్డి ఇవ్వనని చెప్పడంతో కోపంతో దూషిస్తూ లింగారెడ్డిపై, అతని భార్యపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా 12 మందితో తిరిగి వచ్చి ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడేశారు. తలుపులు ధ్వంసం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు 14మందిపై కేసు నమోదు చేశారు.

అకారణంగా వ్యక్తులపై దాడి

చిన్నకోడూరు, జనవరి 1: అకారణంగా దాడికి పాల్పడిన ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. చిన్నకోడూర్ మండలంలోని ఇబ్రాహీంపూర్‌కు చెందిన పల్లె శీను అలియాస్ డబ్బా శ్రీను కొడుకులు పల్లె ప్రేమ్, పల్లె సాగర్ అదే గ్రామానికి చెందిన ప్రశాంత్, ప్రణయ్‌లపై తాగిన మత్తులో దూషిస్తూ కొట్టారు. దీంతో ప్రశాంత్, ప్రణయ్‌ల తలకు గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు ప్రేమ్, సాగర్‌లపై కేసు నమోదైంది.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

పెద్దశంకరంపేట, జనవరి 1: పెద్దశంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన మంగలి లింగయ్య (70) అనే వృద్ధుడు సోమవారం సంగారెడ్డి ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబీకుల కథనం ప్రకారం ఆదివారం సాయంత్రం కమలాపూర్ గ్రామంలో లింగయ్య రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా బొలేరో వాహనం వెనక వైపు తీస్తుండగా వాహన చక్రం లింగయ్య ఎడమ కాలిపైకి రావడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సంగారెడ్డి ఎంఎన్ఆర్ ఆసుపత్రికి తరలిస్తుండగా రక్తస్రావం ఎక్కువ కావడంతో పరిస్థితి విషమించడంతో చికిత్స అందిస్తుండగానే మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పేట పోలీసులు కేసు నమోదు చేశారు.



లింగయ్య (ఫైల్)

హరితహారంపై నీలినీడలు

» నీరుపట్టకపోవడంతో ఎండుతున్న మొక్కలు, నేల కూలుతున్న ట్రీ గార్డులు

» చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చేర్యాల: కోట్లాది రూపాయలు వెచ్చించి చేపట్టిన హరితహారం అమలులో అధికారులు, హరిత సైనికులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నాటిన ప్రతీమొక్కను పరిరక్షించుటకు అవసరమైన వనరులు, వసతులు కల్పించినప్పటికీ చేర్యాల, కొమురవెల్లి మండలాల్లోని వినియోగించుకోవడంలేదు. ఎండిన మొక్కల స్థానంలో కొత్త మొక్కను నాటాలని, ఎప్పటికప్పుడు నీటిని పట్టి పాదులు శుభ్రంచేసి కంటికి రెప్పలా కాపాడాలని మంత్రి హరీశ్‌రావు, జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి చేసిన సూచనలు, ఆదేశాలను బుట్టదాఖలు చేస్తున్నారు. వేలాది మొక్కలు నాటినా సకాలంలో నీటిని పట్టించకపోవడంతో ఎండిపోతున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ఆశించిన మేర వర్షాలు పడడంతో మొక్కలు ఎదుగుదలకు తీసుకోవాల్సిన చర్యలను పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. నీటి వాడకానికి సంబంధించి వ్యయాన్ని సర్దుబాటు చేసుకునే అవకాశం కల్పించినా చిన్నచూపు వహిస్తున్నారు అధికారులు. ప్రజలకు అవగాహన కల్పనకు చర్యలు తీసుకోకపోవడం కూడీ కొంత ప్రభావం చూపుతున్నది. ఇటీవల వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాల వేగవంతానికి చేర్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంతో పాటు మల్లన్న బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశంలోనూ కలెక్టర్ వెంకట్రామారెడ్డి హరితహారం మొక్కల పరిరక్షణకోసం పలు సూచనలు చేశారు. ఎండిన మొక్కల స్థానంలో తిరిగి నాటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు ప్రతీ మొక్కకు ఎరువులు వేసి నీటిని పట్టాలని తెలిపారు. అయినా, ఇప్పటివరకు చేపట్టకపోవడంపై ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది చోద్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, పలు గ్రామాల్లో సంరక్షించిన మొక్కలు ఏపుగా ఎదుగుతుండగా, మరికొన్ని గ్రామాల్లో ఇప్పటికీ చిన్న పాటిగానే దర్శనమిస్తున్నాయి. మొక్కల పరిరక్షణకు గ్రామాలవారీగా హరిత సైనికులను నియమించినా ఆశించినమేర పరిరక్షణ చర్యలు చేపట్టడంలేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. మరింత జాప్యంచేస్తే విలువైన మొక్కలు చేతులారా నిరుపయోగంగా మార్చుకున్న పరిస్థితి తలెత్తనుంది. ఈ విషయమై ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ఉంది. అందులో ప్రజలను సైతం భాగస్వాములు చేయాలని హరితప్రేమికులు కోరుతున్నారు.





చేర్యాల ఆంధ్రాబ్యాంకు సమీపంలో మొక్కను తింటున్న మేక, చేర్యాల-వేచరేణి దారిలోని గుంటూరుపల్లి కాలనీలో ఎండిన మొక్కలు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

» కొత్త సంవత్సరంలో విషాదం

చేర్యాల: నూతన సంవత్సరం వేళ రోడ్డు ప్రమాదం ఆ ఇంట తీరని విషాదం నింపింది. గుర్తు తెలియని వాహనం మృత్యువు రూపంలో కబలించింది. కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామానికి చెందిన చదరపల్లి యాదగిరి(29) జీవనోపాధి నిమిత్తం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సహస్ర పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. నూతన సంవత్సరాన్ని సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వేడుకలను ముగించుకుని రాత్రి ఇంటికి తిరిగివస్తున్నాడు. పొన్నాల గ్రామ శివారులోని రిలయన్స్ పెట్రోల్‌బంక్ సమీపానికి చేరుకోగా, వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. యాదగిరికి భార్య, కుమారుడు ఉన్నారు. బీదదైన యాదగిరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీటీసీ అనూరాధభిక్షపతి కోరారు.

జాలపల్లిలో యువకుడి మృతి

నంగునూరు, మద్దూరు, జనవరి 01: నంగునూరు-జాలపల్లి గ్రామ రహదారిపై ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. జాలపల్లికి వెళ్తున్న టాటీఏస్ అదుపుతప్పి బోల్తాపడటంతో అందులో ప్రయాణిస్తున్న ఐలేని సాయికుమార్(19) తలకు బలమైన గాయమైంది. దీంతో ఆయన అక్కడిక్కడే మృతిచెందగా, ఆయన సోదరుడు రాజ్‌కుమార్, చిన్నాన్న రమేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు రాజగోపాలపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సాయికుమార్ (ఫైల్)

4న అండర్-10, 12, 13 కేటగిరిల్లో అథ్లెటిక్స్ ఎంపికలు

సిద్దిపేట మునిసిపాలిటీ, జనవరి 1: సిద్దిపేట జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 4న జిల్లా సబ్ జూనియర్ అండర్-10, 12, 14 కేటగిరీల్లో అథ్లెటిక్స్ పోటీలకు సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బాలబాలికలకు రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్ తదితర క్రీడల్లో ఎంపికలుంటాయని తెలిపారు. విజేతలను 8, 9న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌కి పంపబడుతారని తెలిపారు.

ప్రమాదవశాత్తు కాలి బూడిదైన హోటల్

» ఆదుకోవాలని బాధితురాలి వేడుకోలు

సిద్దిపేట రూరల్, జనవరి 1: మండలంలోని తడ్కపల్లి గ్రామంలో సోమవారం ఉదయం ప్రమాదవశాత్తు ఓ హోటల్ కాలిబుడిదయింది. గ్రామానికి చెందిన కోటగిరి లలితవ్వ హోటల్ నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. అయితే, సోమవారం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో హోటల్, అందులోని సామగ్రి, రూ.5వేల నగదు కాలిపోయింది. ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని బాధితురాలు కోరింది.



తడ్కపల్లిలో కాలిపోయిన హోటల్ సామగ్రి

చెరువులోపడి వివాహిత మృతి

మెదక్ రూరల్, జనవరి1: చెరువులో దుస్తులను ఉతికేందుకు వెళ్లిన వివాహిత ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన హవేళిఘణాపూర్ మండలం సర్దనలో సోమవారం జరిగింది. సర్దన గ్రామానికి చెందిన యశోద(26) ఆదివారం మధ్యాహ్నం గ్రామ శివారులోని చెరువు వద్దకు దుస్తులను ఉతకడానికి వెళ్లింది. సాయంత్రమైనా ఇంటికి రాలేదు. అంతటా వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో సోమవారం ఉదయం చెరువులో మహిళ మృతదేహం తేలడంతో యశోదదిగా గుర్తించారు. దుస్తులను ఉతుకుతుండగా ప్రమాదశాత్తు నీటిలో మునిగి మృతి చెంది ఉంటుందని గ్రామస్థులు భావిస్తున్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు హవేళిఘణాపూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



యశోద మృతదేహం

అశ్రునయనాలతో కుమారయ్య అంత్యక్రియలు

చేర్యాల: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ అనువంశిక అర్చకుడు పడిగన్నగారి కుమారయ్య(70) మృతిచెందడంపై జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, డీసీసీ ప్రధాన కార్యదర్శి వకులాభరణం నర్సయ్య, నాయకులు ముస్త్యాల యాదగిరి సంతాపం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ఆస్పత్రిలో కుమారయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. పొన్నాల లక్ష్మయ్య ఫోన్‌లో పరామర్శించి ఓదార్చారు. సోమవారం గ్రామంలో కుమారయ్య అంత్యక్రియలను అశ్రునయనాలతో నిర్వహించారు. అంత్యక్రియలలో నాయకులు, ఆలయవర్గాలు పాల్గొన్నారు.



కుమారయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాగపురి రాజలింగం



రోదిస్తున్న బంధువులు

ఇంటర్‌లోనూ గ్రేడింగ్

- ఇంటర్ విద్యార్థులకు ఊరట
- ఒత్తిడి నుంచి ఉపశమనం
- ఈ యేడాది నుంచే అమలు

సంగారెడ్డి అర్బన్, జనవరి 1 : ఇంటర్ విద్యలో సంస్కరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానం అమలు చేస్తూ ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. 2018 ఫిబ్రవరి 28 నుంచి నిర్వహించే ప్రథమ సంవత్సరం ఇంటర్ పరీక్షల నుంచే కొత్త విధానం అమల్లోకి రానుంది. ఈ విద్యా సంవత్సరం ప్రథమ సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థులు సాధించిన మార్కులను పరిగణలోకి తీసుకొని ఏడు రకాల గ్రేడ్లు కేటాయించనున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు ఇటీవల నిర్వహించిన సమావేశంలో దీనిపై ప్రకటన చేశారు. 2017-18 విద్యా సంవత్సరం నుంచి ప్రథమ సంవత్సరం నుంచి గ్రేడ్ విధానం అమలు కానున్నది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 2018-19 విద్యా సంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయించారు.

గ్రేడింగ్ విభాగం ఇలా...

సంగారెడ్డిజిల్లాలో 41 ప్రభుత్వ, 36 ప్రైవేట్ జూనియర్ కళాశాలలున్నాయి. వీటిలో 14వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రథమ సంవత్సరం నుంచి జీపీఏ విధానం ద్వారా విద్యార్థులకు మార్కులు తెలుసుకొనే వీలు లేకుండా గ్రేడింగ్ విధానం అమలు చేయనున్నారు. ఎ1, ఎ2, బి1, బి2, సి1, సి2, డి1 పాయింట్ల రూపంలో మార్కులు వెల్లడించనున్నారు. 91-100 మార్కులకు గ్రేడ్ ఎ1-10 పాయింట్లు, 81-90 మార్కులకు ఎ2-9.0 పాయింట్లు, 71-80 బి1-8.0 పాయింట్లు, 61-70 మార్కులకు బి2-7.0 పాయింట్లు, 51-60 మార్కులకు సి1-6.0 పాయింట్లు, 41-50 మార్కులకు సి2-5.0 పాయింట్లు, 35 -40 మార్కులు వస్తే డి1 -4.0 పాయింట్లు, 0-31 మార్కులు వస్తే అనుత్తీర్ణతగా ప్రకటించనున్నారు. పరీక్షల్లో మార్కు లు సరిగా రాలేదనే భావనతో విద్యార్థులు తరుచూ బలవన్మరణాలకు పాల్పడుతున్న సంఘటనల నేపథ్యంలో గ్రేడింగ్ విధానం ఉంటే ఈ ఆత్మహత్యల నుంచి అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావించి గ్రేడింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 10వ తరగతిలో గ్రేడింగ్ విధానం అమల్లోకి తెచ్చింది.



పరీక్షలు రాస్తున్న ఇంటర్ విద్యార్థులు (ఫైల్ ఫొటో)

అన్నదాత అప్పుగోస



- అవసరాలు తీర్చని బ్యాంకు రుణాలు
- తప్పనిసరి పరిస్థితుల్లో వడ్డీవ్యాపారి వద్దకు రైతులు
- ముందు పెట్టుబడి, తర్వాత వడ్డీ దాడి
- ఎరువులు, పురుగు మందుల రూపంలో అప్పులు
- ప్రతిగా పంటలు తమకే అమ్మాలన్న నిబంధనలు
- అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతలు

గజ్వేల్, జనవరి 1: అన్నదాతకు అప్పుగోస పెరిగింది. బ్యాంకులు ఇస్తున్న రుణాలు రైతుల అవసరాలు తీర్చకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వడ్డీవ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా అప్పులఊబిలో కూరుకుపోతున్నారు.

బ్యాంకు రుణాలు పొందాలంటే ఎన్నో నియమ, నిబంధనలతో పాటు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తున్న సమయంలో రైతన్నలకు ప్రైవేట్ వడ్డీవ్యాపారులే దిక్కవుతున్నారు. ముందు విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు అప్పుగా ఇచ్చి, పంట ఉత్పత్తులు వచ్చాక తమకే అమ్మాలని షరతు విధిస్తున్నారు. దీంతో వడ్డీభారం పెరిగిపోయి రైతన్న విలవిలలాడుతున్నాడు. వడ్డీ గండంలో చిక్కి కొట్టుకుంటున్న రైతన్నలకు బ్యాంకులు ఇచ్చే రుణాలు ఏ మూలకు సరిపోవడం లేదు. దుక్కుల సమయంలో ప్రారంభమయ్యే ఈపెట్టుబడి పంట మార్కెట్‌కు తరలించే వరకు కొనసాగుతుంది. దీంతో అప్పుకుప్పలాగే పెరిగి వచ్చిన పంట ఉత్పత్తులను వడ్డీ వ్యాపారులకే అప్పగించాల్సిన పరిస్థితులు తలెత్తున్నాయి. ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, ఎరువులు, విత్తనాలు విక్రయించే దుకాణాదారులు ముందస్తు పెట్టుబడి ఇచ్చి రైతులపై వడ్డీభారం మోపుతున్నారు. రూ. 2నుంచి 3వరకు వడ్డీని విధిస్తూ పంట ఉత్పత్తులను కాజేస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు.

అన్నదాతలు పంటలపై వచ్చే ఆదాయంతోనే పిల్లల చదువులు, పెళ్లిళ్లు, ఆసుపత్రులు, ఇతరత్రా అవసరాలు తీర్చుకోవాల్సి వస్తుంది. బ్యాంకులు ఇచ్చే రుణం ఏ మూలకు చాలకపోవడంతో రైతన్నలు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. జిల్లాలో వరి, పత్తి, మొక్కజొన్న ఇతరత్రా పంటల సాగుకు ఎకరాకు రూ. 20వేల నుంచి 50వేల వరకు పెట్టుబడులు పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో పంటల దిగుబడులు వచ్చినా, రైతన్నలు మార్కెట్లో ఎక్కువ ధర ఉన్నా పెట్టుబడి ఇచ్చిన వ్యాపారికే పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. దీంతో రైతులకు రూపాయి మిగిలే పరిస్థితి లేకుండా పోయింది.

పంటలకు ప్రభుత్వం ఇచ్చే రూ. 8వేల ప్రోత్సాహంతో తగ్గనున్న భారం రాష్ట్ర ప్రభుత్వం పంటల సాగుకు వచ్చే ఏడాది నుంచి ప్రతి పంటకు ఎకరాకు రూ.4వేలు ఇస్తామన్న ప్రకటనతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుంది. ఈ పెట్టుబడికి ప్రభుత్వం రూ. 4వేలు ప్రతి పంటకు ఇస్తే రైతులకు కొంతలో కొంత ఉపశమనం లభించనున్నది. 1నుంచి4ఎకరాలు ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ఈ ప్రకటన ఊరటనిచ్చేదిగానే ఉంది. ప్రభుత్వం నుంచి ఈ సహాయం అందితే రైతన్నకు ఉపశమనం లభించినట్లవుతుంది. ప్రభుత్వ ప్రకటన అనంతరం, భూరికార్డుల ప్రక్షాళనతో రైతులు ఊరట చెందుతున్నారు.



ప్రజలకు మెరుగైన సేవలందించాలి

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ శివకుమార్

సిద్దిపేట క్రైం, జనవరి 1 : కొత్త సంవత్సరంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శివకుమార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగాసిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేకు కట్ చేసి మాట్లాడారు. ఇప్పటి వరకు హోంగార్డు ఆఫీసర్ నుంచి అడిషనల్ డీసీపీ వరకు అందరూ బాగా కష్టపడి పనిచేయడం వలన కమిషనరేట్‌కు మంచిపేరు వచ్చిందని తెలిపారు. 2018లో మరింత టెక్నాలజీ ఉపయోగించి కమిషనరేట్‌కు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. అధికారులు కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగంగా డీజీపీ చూపించిన లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కమిషనర్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి, అడిషనల్ సీపీ ఏఆర్ బాపురావు, ఏసీపీలు రామేశ్వర్, మహేందర్, బాలాజీ , సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ అధికారులతో గ్రూప్‌ఫొటో దిగిన సీపీ

గురుకులంలో 'కొత్త' వేడుకలు

- విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

తూప్రాన్, జనవరి1: గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అనంతరం అర్ధరాత్రి కేకును కట్ చేసి న్యూ ఇయర్‌కు స్వాగతం పలికారు. తూప్రాన్ మండలం అల్లాపూర్ శివారులోని గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి నిశ్చయించుకున్నారు. ఈ మేరకు అక్కడ ఏర్పాట్లు చేయించారు. భోజనం, భారీ కేకును, టపాసులను సమకూర్చారు. ఆదివారం రాత్రి 10గంటలకు గురుకుల పాఠశాలకు చేరుకున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చలికాలం కావడంతో వేడినీటి సౌకర్యం కల్పించాలని ఎంపీని విద్యార్థులు కోరారు. విద్యార్థులతో కలిసి ప్రభాకర్ రెడ్డి విందు భోజనాలు చేశారు. ఆనంతరం వారికి ఆయన దుప్పట్లను పంపిణీ చేశారు. అర్ధరాత్రి సమయంలో భారీ కేకును విద్యార్థులతో కలిసి కట్ చేశారు. స్వయంగా ఆయనే వారికి తినిపించారు. కార్యక్రమం ముగిసిన తరువాత గురుకుల పాఠశాలలోనే విద్యార్థులతో కలిసి ఆయన నిద్ర పోయారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దత్తాత్రేయశర్మ, పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, జడ్పీటీసీ సుమనరెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్, ఫాక్స్ చైర్మన్ మహీపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.



తూప్రాన్ గురుకులంలో కేకును కట్ చేసి విద్యార్థికి తినిపిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

రూ.12 కోట్లు తాగేశారు

- మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో భారీగా మద్యం విక్రయాలు
- గతేడాది సుమారు రూ.10 కోట్ల అమ్మకాలు
- ఈసారి సుమారు రూ.12 కోట్ల మేర తాగిన మందుబాబులు
- ధరలు పెరిగినా కొనుగోలుకు జంకని వైనం
- చికెన్ విక్రయాలదీ అదే పరిస్థితి
- ఆదివారం సాయంత్రానికే మాంసపు దుకాణాలు మూత
- కోటి రూపాయల మేర విక్రయం
- కొత్త వేడుకలను భారీగా జరుపుకున్న యువత

కొత్త సంవత్సర వేడుకల్లో యువకులు విందులు, వినోదాలతో చిందులేశారు. కేకలను కట్‌చేసి 2018కి స్వాగతం పలికి మత్తులో మునిగితేలారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో రూ.12 కోట్ల మద్యాన్ని ఖాళీ చేశారు. గతేడాది సుమారు రూ.10కోట్ల మద్యమే అమ్ముడవగా, ఈసారి దాన్ని మించి పోయింది. సోమవారం కూడా సెలవు కావడంతో వేడుకలు కొనసాగాయి.



మెదక్ పట్టణంలోని ఓ వైన్ షాపు వద్ద మద్యం కొనుగోలు చేస్తున్న దృశ్యం

మెదక్, జనవరి 1: పాత సంవత్సరానికి ఘనంగా గుడ్‌బై చెబుతూ.. న్యూఇయర్‌కు అంతకురెట్టింపు స్థాయిలో ఆహ్వానం పలికింది జిల్లా యువతరం. ఆదివారం సాయంత్రం నుంచి మద్యం సేవిస్తూ.. అర్ధరాత్రి 12 గంటలకు తేదీ మారుతుండగా న్యూ ఇయర్‌ను మందుతో స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఎక్కడ చూసినా బైకులపై యువకుల కేరింతలతో శుభాకాంక్షలు చెబుతూ కలియదిరిగారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో గతేడాది వేడుకలతో పోల్చితే ఈసారి కోటిన్నర రూపాయల అదనపు మద్యం విక్రయాలు జరిగాయి. మెదక్, సంగారెడ్డి జిల్లాలకు సంబంధించి మద్యాన్ని షాపుల యజమానులు కొల్చారం మండలం ఘణపూర్‌లోని ఐఎంఎల్ డిపో నుంచే దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది.

మెదక్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని వంద వైన్సులు, ఆరు బార్లలో గతేడాది 2016 డిసెంబరు 28, 29, 30, 31 తేదీల్లో వరుసగా రూ. 2.10 కోట్లు, రూ.1.18 కోట్లు, రూ.3.49 కోట్లు, రూ.2.30కోట్ల విక్రయాలు జరిగాయి. 2017 సంవత్సరంలో అవే తేదీల్లో రూ.5.31 కోట్లు, రూ. 1.87 కోట్లు, రూ.3.49 కోట్లు, రూ.1.10 కోట్ల విక్రయాలు జరిగాయి. 2016 సంబరాల్లో రూ. 9.7 కోట్ల మద్యం విక్రయించగా, 2017లో రూ. 11.77 కోట్లు అమ్మకాలు జరిగాయి. సుమారు కోటిన్నర రూపాయలు అధికంగా ఈసారి వేడుకలకు మందుబాబులు వెచ్చించారు.

ధరలు పెరిగినా పెరిగిన కొనుగోలు

మద్యం ధరలు పెరిగినా కొత్త సంవత్సరం వేడుకల నిమిత్తం యువకులు అత్యంత ఉత్సాహంతో కొనుగోలు చేశారు. నాలుగు రోజుల క్రితం ప్రభుత్వం మద్యం ధరలను పెంచుతూ కొత్త ధరల జాబితాను విడుదల చేసింది. పెరిగిన మద్యం ధరలను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకుండా విచ్చలవిడిగా డబ్బు వెచ్చించారు. సంవత్సరం ఆఖరురోజు ఆదివారం కావడంతో మందుబాబుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఎంచక్కా మద్యాన్ని ఆస్వాదిస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1వ తేదీని సెలవుగా ప్రకటించడంతో రెండో రోజు కూడా వేడుకలు కొనసాగాయి. చికెన్ విక్రయాలు జిల్లాలో జోరుగా జరిగాయి. కిలో చికెన్ రూ.180కు వెచ్చించి కొనుగోళ్లు చేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా సుమారు రూ.కోటి విలువైన చికెన్‌ను విక్రయించినట్టు వ్యాపారులు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రానికల్లా చికెన్ అయిపోవడంతో దుకాణాలు మూసేసినట్టు వివరించారు.

కేకులకూ భలే గిరాకీ....

ఈ మధ్యకాలంలో యువతరంలో కేక్ కల్చర్ పెరిగిపోయింది. కొత్త సంవత్సరం వేడుకల్లో కనీ వినీ ఎరుగని రీతిలో కేకుల అమ్ముడుపోయాయి. ఇళ్లలో కుటుంబ సభ్యులంతా కలిసి కేకులు కట్ చేసుకుని కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పారు. మెదక్ జిల్లా కేంద్రంలోని బేకరీల్లో పట్టణ ప్రజలే కాకుండా గ్రామీణులు కూడా భారీ ఎత్తున కేకులు కొనుగోలు చేశారు. కేకుల కొనుగోలు లక్షల రూపాయలు వెచ్చించి ఉంటారని ఓ బేకరీ యజమాని 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

విజ్ఞాన యాత్ర.. అంతా తికమక

- జిల్లా పరిషత్ పాఠశాలలకే అనుమతులు
- అందులోనూ 9, 10 తరగతుల విద్యార్థులకే అవకాశం
- అది కూడా ఎంపిక చేసిన స్కూళ్లే
- 40 మందినే తీసుకెళ్లాలట!
- ఇచ్చే ప్రోత్సాహకం రూ.8వేలు
- రాష్ట్రంలోనే యాత్రంటూ మెలిక
- బాబోయ్ మేమెళ్లలేమంటున్న ఉపాధ్యాయులు

మెదక్ రూరల్, జనవరి1: సర్కారు బడుల్లోని విద్యార్థులు విజ్ఞాన యాత్రకు వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రతి విద్యార్థికి రూ.200చొప్పున ఇస్తామనడంతో అందరూ ఆనందం వ్యక్తం చేశారు. కానీ అందులో పెట్టి మెలికలు ఇబ్బందిగా మారాయి.. మేమెళ్లం బాబోయ్ అంటున్నారు. కానీ కొందరికే అవకాశమిచ్చింది. అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న స్కూళ్లను ఎంపిక చేసింది. అందులోనూ 40 మందినే తీసుకెళ్లాలనే నిబంధన పెట్టింది. విజ్ఞాన యాత్ర అంటారు... కానీ రాష్ట్రం దాటొద్దని హద్దు పెట్టారు. దీంతో వెళ్లాలా? వద్దా? అనే సందిగ్ధం ఉపాధ్యాయులను వేధిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞాన యాత్రలపై నిషేధాన్ని ఎత్తి వేసింది. 2014లో హిమాచల్ ప్రదేశ్‌లోని ఇబియాస్ నదిలో విజ్ఞాన యాత్రకని వెళ్లిన హైదరాబాద్‌కు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు నదిలో మృతి చెందడంతో రాష్ట్ర విద్యాశాఖ విజ్ఞాన యాత్రలను నిషేధించింది. దీంతో అప్పటి నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ బడుల్లో నుంచి విజ్ఞానయాత్రలు నిలిచిపోయాయి. కొన్నిచోట్ల ధైర్యం చేసినా సెలవు దినాల్లోనే యాత్రకు వెళ్లి ఒకటి, రెండ్రోజుల్లోనే తిరిగొచ్చేవారు. ఇలా వెళ్లి.. అలా రావడంతో విద్యార్థుల్లోనూ అసంతృప్తిగా ఉండేది. మూడేళ్లుగా నిలిచిపోయిన విజ్ఞాన యాత్రకు ఇటీవల ప్రభుత్వం అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే యాత్రలను ప్రోత్సహించేందుకు ప్రతి విద్యార్థికి రూ.200 ఇవ్వడానికి కూడా అంగీకరించింది. ఇదంతా బాగానే ఉన్నా నిబంధనల్లోని లొసుగులే ఇబ్బందికరంగా మారుతున్నాయి. జిల్లాలో ప్రభుత్వం జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 925 ఉన్నాయి. కానీ విజ్ఞాన యాత్రకు వెళ్లేందుకు అనుమతి ఉన్నత పాఠశాలలోని 9, 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే అని మెలిక పెట్టింది. అందులోనూ అందరికి ఇచ్చారా అంటే అదీలేదు. కేవలం 40మందినే యాత్రకు తీసుకెళ్లాలని నిబంధన విధించింది. జిల్లాలో 143 జడ్పీ పాఠశాలలుంటే అందులో 75 స్కూళ్లను మాత్రమే ఎంపిక చేసింది. విద్యాశాఖనే విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న వాటిని ఎంపిక చేసి వారిలోనుంచి కేవలం 40 మందిని మాత్రమే తీసుకెళ్లాలని చెబితే ఎలా అంటూ ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. వీటితో పాటు విజ్ఞా యాత్రకు కూడా రాష్ట్ర పరిధిలో వెళ్లితే ప్రభుత్వ ప్రోత్సాహం అందుతుంది. రాష్ట్రంలో ఆశించిన పర్యాటక ప్రాంతాలు లేని విషయం తెలిసిందే. కనీసం ఉమ్మడి రాష్ట్రం వరకైన అనుమతి ఇస్తే బాగుండేదని పలువురు వాపోతున్నారు.

అనుమతుల్లో అన్ని తిరకాసులే

విజ్ఞాన యాత్రలకు ప్రభుత్వం అనేక మెలికలు పెట్టడం ఒకటైతే యాత్ర జనవరి 10 వరకే వెళ్లాలనే నిబంధన అవరోధంగా మారింది. చాలావరకు స్కూళ్లు సంక్రాంతి సెలవుల్లోనే యాత్రలకు వెళ్తుంటారు. కానీ సెలవు కంటే ముందే నిబంధనలు పెట్టడం మూలంగా అన్ని స్కూళ్లకు ఇబ్బంకరంగా మారింది. అధిక సంఖ్య ఉన్న విద్యార్థుల్లో నుంచి 40మందినే ఎంపిక చేయడం ఎలా సాధ్యమో విద్యాశాఖనే చెప్పాలి. మిగతా పాఠశాలల విద్యార్థులకు విజ్ఞాన యాత్ర అవసరం లేదా? అనే విషయం కూడా ఆ శాఖకే తెలియాలి. వెళ్లమంటూనే సర్కారు మెలికలు పెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం రూ.8వేలతో 40 మంది విద్యార్థులను తీసుకెళ్లమని చెప్పడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యాశాఖ ఇస్తున్న రూ. 8 వేలు ఎందుకూ సరిపోవని తెలిపారు. హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సును అద్దెకు తీసుకు వెళ్లాలన్నా, రూ.10 నుంచి రూ.15 వేల వరకు ఖర్చవుతుంది. ఇక రాష్ట్రంలో తిరగాలంటే ఎంత కావాలో అధికారులకే తెలియాలి. ప్రభుత్వం పెట్టిన మెలికలు తొలగించి అన్ని స్కూళ్లకు అనుమతి ఇస్తేనే ఉపయోగకరంగా ఉంటుందని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

అందరికీ అనుమతులివ్వాలి



విజ్ఞాన యాత్రలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం మంచిదే. కానీ అందులోనూ కొన్ని స్కూళ్లకు అవకాశమివ్వకపోవడం సరికాదు. విద్యార్థుల సంఖ్య ఎక్కువున్న వాటినే ఎంపిక చేయడం, కేవలం 40మందినే తీసుకెళ్లమనడం ఇబ్బందికరం. కేవలం ఒక్క రోజులోనే, రాష్ట్రంలోనే అంటే ఎలా సాధ్యం? విద్యార్థులకు కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం లేకుండాపోతుంది.

—మధుకర్‌రావు, ఉపాధ్యాయుడు

ప్రోత్సాహకం డబ్బు సరిపోదు



విజ్ఞాన యాత్రకు ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.200 ఇచ్చే ప్రోత్సాహకం డబ్బు ఏమాత్రం సరిపోదు. ఒకరోజులో 100కిలోమీటర్ల ప్రయాణం చేసినా వేలాది రూపాయల ఖర్చవుతుంది. ప్రభుత్వం ఇస్తున్న రూ.8వేలు వాహనం అద్దె కూడా సరిపోదు. విద్యాశాఖ నిబంధనలు సడలించి అన్ని పాఠశాలలకు అవకాశమిస్తేనే ఉపయోగకరంగా ఉంటుంది.

—మల్లారెడ్డి, ఉపాధ్యాయుడు

ఎస్పీ కార్యాలయంలో 'కొత్త' వేడుకలు

- కేక్‌ను చేసిన ఎస్పీ చందనాదీప్తి

మెదక్, జనవరి 1: జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎస్పీ చందనాదీప్తి కేక్‌ను కట్‌చేసి జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో జిల్లా సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించి శాఖకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రజలకు నమ్మకం కలిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేయాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ పోలీసులపై సదుద్దేశం కలిగేలా కృషి చేయాలని సూచించారు. నిజాయితీతో ప్రజలకు తగిన న్యాయం చేస్తూ శాఖకు గుర్తింపు తేవాలని ఎస్పీ చందనా దీప్తి ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నాగరాజు, మెదక్, తూప్రాన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ పరిశీలకుడిగా కాశీనాథ్ నియామకం

మెదక్ రూరల్, జనవరి1: టీడీపీ మెదక్ పార్లమెంట్ పరిశీలకుడిగా కాశీనాథ్‌ను నియమించారు. ఈ నెల 4 నుంచి మండల స్థాయి నేతలకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా జిల్లాల పరిశీలకులను నియమించింది. మెదక్, మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాల పరిశీలకుడిగా కాశీనాథ్‌ను నియమిస్తూ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. మండల స్థాయి నేతలు, అధ్యక్షుడు, కార్యదర్శులతో పాటు ఇతర ముఖ్య నేతలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఇందులో పది అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిసింది. రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధికి ఓ పరిశీలకుడిని నియమించారు. టీఆర్ఎస్ వైఫల్యాలు, నీటి ప్రాజెక్టులు, ప్రభుత్వం తీరుపై ఎండగట్టడంతో పాటు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీని బలోపేతానికి పరిశీలకులు పని చేయనున్నట్టు పార్టీ వర్గాలు వివరించాయి.

నిరుద్యోగులకు బాసటగా సన్ పరివార్

- సంస్థ చైర్మన్ పి.రవీందర్

సంగారెడ్డి రూరల్, జనవరి 1: నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకే సన్ పరివార్ సంస్థను ప్రారంభించామని ఆ సంస్థ చైర్మన్ ప్రేమా రవీందర్ అన్నారు. కొండాపూర్ మండలం మల్కాపూర్‌లోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సన్ పరివార్ సంస్థ మెతుకు చిట్‌ఫండ్, మెతుకు సీమ హెల్త్ ఫౌండేషన్ లోగోలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు వారి ప్రావీణ్యాలను ఆధారంగా ఉపాధి చూపేందుకు కృషి చేస్తామన్నారు. అందరినీ కలుపుకునిపోయేందుకు ఈ వేడుకలకు కుటుంబ సమేతంగా ఆహ్వానించామన్నారు. ఆమేరకు యువత ముందుకు రావాలని అన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





పెద్దశంకరంపేట కొప్పోలులో ప్రత్యేక పూజలు చేస్తున్న పురోహితులు, చిన్నశంకరంపేటలో నూతన సంవత్సర వేడుకలు, రామాయంపేటలో న్యూఇయర్ ముగ్గులు వేస్తున్న మహిళలు

పెద్దశంకరంపేట,జనవరి1: మండల కేంద్రమైన పెద్దశంకరంపేటతో పాటు ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడు కలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధ రాత్రి 12 గంటలకు యువత ఒకరి కొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకు న్నారు.

సోమవారం నూతన సం వత్సరం తొలి రోజు కావడంతో కొప్పోలు ఉమాసంగమేశ్వర స్వామి ఆలయంతో పాటు పలుఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొప్పోలులో అన్న దాన కార్య క్రమం చేపట్టారు. నూతన సంవ త్సరం పురస్కరించుకొని కల్లాపి చల్లి ఇంటి ఎదుట రంగురంగుల రంగవల్లికలు వేయ డంతో పాటు 2018 స్వాగతం తెలుపుతూ అందంగా ముగ్గులు వేశారు. పలుచర్చిలలో సైతం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రామాయంపేటలో

రామాయంపేట, జనవరి 1: 2018 సంవ త్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకు న్నారు.

సోమవారం వేకువజా మునే ఇళ్లఎదుట రంగురంగుల ముగ్గు లతో అలంకరించారు. కొత్తసంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మహిళలు రంగురంగుల ముగ్గులతో వాకిళ్లను అలంక రించారు.

చిన్నశంకరంపేటలో

చిన్నశంకరంపేట, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు యువత ఘనంగా నిర్వ హించుకున్నారు. 2018 నూతన సంవత్సర ఆహ్వానాన్ని కులమతా లకతీతంగా యువ కులు సంబరాలు జరు పుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. జనవరి 1వ తేదీ ఉదయం ఆల యాలు భక్తులతో కిటకిట లాడాయి.

రేగోడులో

రేగోడు, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలు రేగోడు మండలంలో జోస్‌గా జరు పుకున్నారు. రేగోడుతో పాటు ఆయాగ్రా మాల్లో యూత్ ఆధ్వర్యంలో డీజేలు, సౌండ్లు ఏర్పాటు చేసి నృత్యాలు చేశారు. కొత్త సంవ త్సర వేడుకల సంద ర్భంగా ఇళ్లలో కేక్‌లను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వాసవీ, వనితా క్లబ్‌ల నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గం రాధాకృష్ణ, లక్ష్మీనారా-యణ, శ్రీనివాస్

మెదక్ అర్బన్, జనవరి 1: మెదక్ వాసవీ, వనితాక్లబ్ నూతనకార్యవర్గం సోమవారం బాధ్య తలు స్వీకరించారు. ఉదయం స్థానిక వాసవీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2018 సంవత్సరానికి వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా కాముని రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బొందుగుల లక్ష్మీ నారాయణ, కోశాధికారిగా కొమ్ము శ్రీనివాస్ బాధ్య తలు చేపట్టగా, వనితాక్లబ్ అధ్యక్షురాలుగా రుక్మిణి, ప్రధాన కార్యదర్శిగా స్వరూప, కోశాధికారిగా వసంత బాధ్యతలు స్వీకరించారు. అలాగే జోన్ చైర్మన్ గంజి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పురం వెంకటనారా యణ, శివనంది నారా యణ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం కొలువు దీరారు.

శంకర్ మృతిపై ఇరిగేషన్ యూనియన్ నివాళి



శంకర్ (ఫైల్)

మెదక్ అర్బన్, జనవరి 1: మెదక్ ఇరిగే షన్ సబ్ డివిజన్ పరిధిలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న శంకర్ సోమ వారం గుండెపో టుతో మృతి చెందారు. ఆయన మృతిపై యూనియన్ నేతలు తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

సహఉద్యోగులతో కలిసి మెలిసి వ్యవహ రించే ఇరిగేషన్ ఉద్యోగి శంకర్ అకాల మరణం చెందడంతో తమ యూనియన్ ఓ మంచి మిత్రుడిని కోల్పోయిందని జిల్లా ఇరిగే షన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంత నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.

సోమవారం శంకర్ మృతికి సంతాప సూచ కంగా కార్యాలయం ఆవరణలో ఆయనకు నివాళులర్పించారు. యూనియన్ బలోపేతా నికి శంకర్ కృషిని డివిజన్ అధ్యక్షుడు దుర్గయ్య శ్లాఘించారు. టీఎన్జీవో జిల్లా అధ్య క్షుడు మేడిశెట్టి శ్యాంరావు, నీటిపారుదల ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు.

టీపీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ స్పీకర్

మెదక్ అర్బన్, జనవరి 1: టీపీఆర్టీయూ ఉమ్మడి జిల్లా నూతనసంవత్సర క్యాలెండర్, డైరీని సోమ వారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఉపస భాపతి పద్మాదేవేందర్‌రెడ్డిచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు అమ రకుల లచ్చిరెడ్డి, మెదక్‌జిల్లా అధ్యక్షుడు పట్నం సం జీవ య్యతో పాటు పన్నీరు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మురళీ ధర్, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, హైదర్‌హుస్సేన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



టీపీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపసభాపతి

బ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్‌గా దేశాయిపేట లింగమూర్తిశర్మ



లింగమూర్తిశర్మ

మెదక్ అర్బన్, జనవరి 1: మెదక్‌జిల్లా బ్రాహ్మణ సంఘం యువజన విభాగ జిల్లా కన్వీ నర్‌గా దేశాయి పేట లింగమూర్తిశ ర్మని నియమించారు. ఆదివారం రామాయంపేటలో జరిగిన కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శాస్త్రులమ ధుశ్రీ ఆధ్వర్యం లో మెదక్ పట్టణానికి చెందిన ప్రముఖ పురోహితులు లింగమూర్తిశర్మను యువ జన జిల్లా కన్వీనర్‌గా, కో కన్వీనర్‌గా నర్సాపూర్‌కు చెందిన వంశీకృష్ణ, తూప్రాన్ డివి జన్‌కు చెందిన పవన్‌ను నియమించారు.

టీఆర్ఎస్‌కు కాలం చెల్లింది

» టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఏకే గంగాధర్‌రావు

చిన్నశంకరంపేట, జనవరి 1: టీఆర్ఎస్‌కు కాలం చెల్లిందని రాబోయే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని టీడీపీ జిల్లాఅ ధ్యక్షుడు ఏకే గంగాధర్‌రావు అన్నారు. సోమవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ అనేక హామీ లతో గద్దెనెక్కిన ప్రభుత్వం కనీసం ఏకకాలంలో రైతు రుణ మాఫీ చేయలేదన్నారు. తెలుగు మహాసభలను నిర్వహించిన సీఎంకేసీఆర్ ఇండియన్‌సైన్స్ కాంగ్రెస్ నిర్వహించకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. త్వరలో ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామ న్నారు. సంద ర్భంగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు నాయ కులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు తెలి పారు. కార్యక్రమంలో పులి ప్రభాకర్, భిక్షపతి పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న గంగాధర్‌రావు

సూతారి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

మెదక్ అర్బన్, జనవరి 1: హనుమాన్ సూతారి సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మెదక్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాందేవ్‌చే ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్య క్షులు కృష్ణ, నగరం మల్లేశం, అంజయ్య, సిద్ధి రాములు, కొమురయ్య, సత్యం, లక్ష్మీనారా యణ, పెంటయ్య, మల్లేశం, కిషన్, గుండయ్య, యాదగిరి, శ్రీనివాస్‌రావు, వెంకటే శ్వర్‌రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఇటిక్యాలలో సత్సంగ్ కార్యక్రమం

రేగోడు, జనవరి 1: మండలంలోని ఆర్.ఇటిక్యాల గ్రామంలో బీచ్కుంద పీఠాధిపతి సోమాయప్ప మహరాజ్ సోమవారం ఆధ్యాత్మిక సత్సంగ్ కార్య క్రమాన్ని నిర్వహించారు. హిందు సంప్రదాయం గురించి వివరించారు. భక్తితో మనశ్శాంతి వస్తుందని తెలియజేశారు. అంతకుముందు రేగోడు నుంచి ఆర్.ఇటిక్యాల వరకు యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రేగోడు రాధాకిషన్, ప్యారారం సంగారెడ్డి, బస్వరాజ్, తదితరులు ఉన్నారు.

నేడు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

గజ్వేల్, జనవరి 1: ఈ నెల 2 మంగళ వారం రోజున మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని మిషన్ భగీరథ డీఈఈ ఎన్. నాగార్జున రావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

రంగు మారుతున్న నారుమళ్లు

- **చలి ప్రభావంతో రోగాలు**
- **జింకులోపమే కారణమంటున్న అధికారులు**

పాపన్నపేట, జనవరి 1: నారుమళ్లకు తెగుళ్ల సోకడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రెండో పంట కోసం వేసిన నారుమళ్లు నాట్లువేసే దశకువచ్చిన సమయంలో తెగుళ్ల సోకి ఎరుపురంగులోకి మారుతున్నాయి. నారుమళ్లు మొలకెత్తిన నాటినుంచి రైతులు తుకాలను దక్కించుకోవడానికి నానా యాతన పడుతున్నారు. తుకంవేసిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి రోగాలబారిన పడకుండా ఉన్నట్లయితే పోసిన నారు మళ్లన్నీ ఏతకువచ్చేవి. రోగాల సోకని నారుమళ్లను రైతులు నాట్లు వేస్తున్నారు. అత్యధికంగా వరిసాగుపై ఆధారపడిన పాపన్నపేట మండలంలో తూకాలు రోగాలబారిన పడకపోయి ఉంటే ఈ పాటికే యాసంగి నాట్లు సగానికి పైగా పూర్తయ్యేవి. మండ లంలో సుమారుగా 15వేల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపడుతున్నట్లు వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. తుకాలకు తెగుళ్ల సోకడంతో సగానికి పైగా పూర్తికావాల్సిన నాట్లు నత్త నడకన కొనసాగుతున్నాయి. తెగుళ్ల సోకిన నారుమళ్లన్నీ ఎరుపురంగులోకి మారి మొలక కుదించుకుపోయి ముడతలు వారుతోంది. ఈ విషయమై సంబంధిత అధికారులను వివరణ కోరగా నారు పోసేటప్పుడు కనీసం అరకిలో జింకు రైతులు తప్పకుండా వాడిఉంటే తుకాలు రోగాలబారిన పడేవి కావంటున్నారు. జింకు లోపం వల్లే నారుమళ్లు తెగుళ్లబారిన పడుతున్నాయని వ్యవసాయాధికారి నెలవంక పేర్కొన్నారు. జింకుసలామిన్ వంటి పురుగు మందులను పిచికారీ చేస్తే సరిపోతుందని వారు పేర్కొంటున్నారు. చలితీవ్రత కూడా అధికంగా ఉండడంతో నారుమళ్లపై చలిప్రభావం ఉందన్నారు. దీంతో లేతగా ఎదుగుతున్న నారు చలికి ముడుచుకోపోయే ప్రమాదం ఉంటుందన్నారు. పాపన్నపేట మండల పరిధిలోని కొంపల్లి, చీకోడ్ గ్రామాల్లో తెగులుశాతం అధికంగా ఉందన్నారు. మిన్ పూర్, కుర్తివాడ, యూసూఫ్‌పేట, ఎల్లాపూర్ తదితర గ్రామాల్లో ఇప్పుడిప్పుడే నారుమళ్లకు తెగుళ్ల సోకుతున్నాయన్నారు.

రైతులు తగినచర్యలు తీసుకుంటే నారుమళ్లపై తెగుళ్ల రాకుండా నివారిం చుకోవచ్చని పేర్కొన్నారు. తెగుళ్ల పూర్తిగా నయమైన తర్వాతనే వరినాట్లకు రైతులు సిద్ధం కావాలని వారు సూచించారు.


ఎరుపురంగులోకి మారిన నారుమడి

గుండెపోటుతో ఇరిగేషన్ ఉద్యోగి మృతి

పాపన్నపేట, జనవరి 1: గుండెపోటుతో ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి మరణించిన సంఘటన సోమవారం పాపన్నపేట మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని అర్కెలగ్రామ పంచాయతీ పరిధిలోని తండాకు చెందిన శంకర్(55) ఇరిగేషన్‌శాఖలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం సెలవు దినం కావడంతో ఇంటి వద్ద ఉన్నశంకర్ భార్యాపిల్లలతో కలిసి రాత్రి నిద్రకు ఉపక్రమించారు. తెల్లవారి శంకర్ లేవకపోవడంతో కుటుంబసభ్యులు నిద్రలేపేందుకు ప్రయత్నించగా చలనం లేదు. వెంటనే ఆయనను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా నిద్రలోనే గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు పేర్కొన్నట్లు బంధువులు తెలిపారు. సోమవారం ఆయన స్వగ్రామంలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి. సంబంధితశాఖ సహచర అధికారులు, స్నేహితులు, బంధువులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలి

- **సీఎం కేసీఆర్ అఖిల పక్షంతో ఢిల్లీ వెళ్లాలి**
- **ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన అధ్యక్షుడు బాల్‌రాజ్**


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మెదక్ రూరల్, జనవరి 1: ఎస్సీ వర్గీకణ బిల్లు పార్లమెంట్ శీతాకాల సమాశాల్లోనే చట్టం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన అధ్యక్షుడు బాల్ రాజ్ డిమాండ్ చేశారు. సోమవారం మెదక్‌లోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీవర్గీకణ బిల్లును ప్రస్తుత సమావేశాల్లోనే పెట్టా లని కోరారు. సీఎం కేసీఆర్ అఖిల పక్ష నేతలతో ఢిల్లీ వెళ్లి కేంద్రంతో చర్చించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం అనుకూలంగా ఉన్నామని చెబుతున్న కేసీఆర్ మాట ప్రకారం శీతాకాల సమా వేశాల్లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

రామాయంపేట, జనవరి 1: రామాయంపేట, నిజాంపేట మండలాల్లో మంగళవారం విద్యుత్ అంతరాయం ఏర్పడ నుంది. ఉదయం 11 నుంచి 3గంటల పాటు కరెంటు సరఫరా నిలిపివేయను న్నట్లు స్థానిక ట్రాన్స్‌కో ఏఈ ప్రశాంత్‌కు మార్ తెలిపారు. 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మ తుల నేపథ్యంలో అంతరాయం జరగనుందన్నారు. ఈ దృష్ట్యా రెండుమండలాల ప్రజలు తమకు సహక రించాలని ఆయన కోరారు.

నాసిరకం చేపలు పంపిణీ చేశారు

- **సబ్సిడీ చేపలు ఎదగడం లేదంటూ ఆగ్రహం**
- **మత్స్యకారుల ఆందోళన**

మెదక్ రూరల్, జనవరి1: నాసిరకం చేప పిల్లలు పంపిణీ చేశారంటూ మత్స్యకారులు ఆందోళన నిర్వహించిన ఘటన హవేళి ఘణాపూర్ మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామశివారులోని పెద్దచెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో సబ్సిడి చేపల పంపిణి చేశారు.

సెప్టెంబర్‌లో చేప పిల్లలు విడుదల చేశారు. తీరా మత్స్యకారులు చేపలు పట్టేం దుకు వెళ్లగా అందులో చిన్నపిల్లలే వలకు వచ్చాయి. తీరా అన్ని చేపలు అలాగే ఉండ డంతో ఆగ్రహించిన మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సిద్దిరాములు, పోచయ్య, కిషన్, యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన నాసిరకం పిల్లలు ఎదగడం లేదని ఆరోపించారు. గతంలో చేపలు మాత్రం పెరిగి.. సెప్టెంబర్‌లో విడుదల చేసిన చేపలు వంద గ్రాములకు పైగా పెరగాల్సి ఉందన్నారు. కానీ పంపిణీ చేసిన వాటిల్లో అధిక శాతం నాసిరకంగా ఉండడం వల్ల చేపలు చిన్నసైజులోనే ఉన్నాయని వాపోయారు.


ఎదగని చేప పిల్లలు

సత్యసాయి మందిరంలో
నూతన సంవత్సర వేడుకలు

మెదక్ అర్బన్, జనవరి 1: పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్స రానికి స్వాగతం తెలుపుతూ స్థానిక సత్యసాయి మందిరంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మూడుగంటల పాటు సర్వమత సంకీర్తనలను సాయిభక్తులు ఆలపించారు. కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. లబ్ధిదారులకు నిత్య నారాయణసేవ, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సత్యసాయి సమితి సేవలను విస్తరింపజేయాలని, అందుకు సభ్యుల సహాయ సహకారాలు ఉండాలన్నారు. ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు శిరిగె ప్రభాకర్, ఆధ్యాత్మిక సమన్వయ కర్త వెంకటేశం, మహిళా కన్వీనర్ రుక్మిణి, శ్రీరాం, సాయికృష్ణ, జిల్లా బాధ్యులు సత్యనారాయణ, పీఆర్‌వో మంగ శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


కేక్‌ను కట్ చేస్తున్న సత్యసాయి సేవా సమితి బాధ్యులు

రేపు ఏడుపాయల్లో బహిరంగ వేలంపాటలు

పాపన్నపేట, జనవరి 1: ఈనెల 3వ తేదీన ఏడుపాయల్లో బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈవో వెంకట కిషన్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 16న జరగబోయే మాఘ అమా వాస్య పర్వదినంతో పాటు ఫిబ్రవరి 13 నుంచి వారంరోజులపాటు జరిగే మహా శివరాత్రి ఏడుపాయల జాతరలో తలనీ లాలు పోగుచేసుకునే హక్కుతోపాటూ కొబ్బరిముక్కలు, దేవస్థాన ప్రాంగణంలో టెంట్లు, వంటపాత్రలు భక్తులకు సరఫ రాచేసే హక్కుకోసం వేలం పాటలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో పాల్గొ నేవారు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్కుతో టెండర్లలో పాల్గొనా లని పేర్కొన్నారు. తలనీలాలు టెండర్లలో పాల్గొనే పాటదారు రూ. 3 లక్షల ధరావతు, కొబ్బరి ముక్కలు పాట దారు రూ. 2లక్షల ధరావతు, దేవస్థాన ప్రాంగణంలో టెంట్లు, వంట పాత్రలు భక్తులకు సరఫరా చేయడానికి హక్కు పొందడానికి పాల్గొనేవారు రూ. 5లక్షల ధరావతు పెట్టాల్సి ఉంటుందన్నారు. గతంలో దేవస్థానానికి బకాయిపడిన వ్యక్తులు వేలం పాటలో పాల్గొనేందుకు అనర్హులుగా పేర్కొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ


పడిపూజ చేస్తున్న మాలధారులు

రామాయంపేట, జనవరి 1: పట్టణంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా సాగింది. సోమవారం మధ్యాహ్నం ఇక్కడి అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. గురుస్వాముల నేతృత్వంలో భక్తులు భారీగా కదలిరాగా సుమారు మూడు గంటలపాటు అయ్యప్ప నామస్మరణతో ఆలయం మార్మ్రోగింది. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి పల్లె జితేందర్‌గౌడ్, జికేతోపాటు వందమంది అయ్యప్పస్వాములు ఉన్నారు.


పూజలో పాల్గొన్న భక్తులు

నర్సాపూర్

• నర్సాపూర్ • శివంపేట • కౌడిపల్లి • కొల్చారం • చిలప్‌చేడ్

అభివృద్ధికి ఆమడ దూరంలో 'పైతెర'

కొల్చారం, జనవరి 1: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో లక్షల రూపాయల నిధులు విడుదల చేయగా, అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కొల్చారం మండలం పైతెర గ్రామంలో ఎటు చూసినా సమస్యలతో తల్లడిల్లుతున్నారు. మురికి కాల్వలు శుభ్రం చేయక ఎన్నో రోజులవుతున్నప్పటికీ అధికారులు, సర్పంచ్ పట్టించుకోవడం గ్రామస్థులు పేర్కొంటున్నారు. అలాగే తాగునీటి వాటర్ ట్యాంక్ లీకేజీ అవుతున్నప్పటికీ ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బీసీ కాలనీలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన తాగునీటి వాటర్ ట్యాంక్ లీకేజీ కావడంతో చుట్టు ప్రక్కల ఉన్న ఇళ్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే గ్రామంలో పలు సమస్యలు ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోవడం లేదని ఆ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గతంలో నూతన పంచాయతీ భవనం నిర్మించాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి విన్నవించినప్పటికీ టీఆర్‌ఎస్ పార్టీలో గ్రూపు విబేధాల వల్ల గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండటం జరుగుతుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గత కొన్ని రోజుల క్రితం గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణం శంకుస్థాపన కోసం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రావడంతో గ్రామంలో ఉన్న అధికార పార్టీకి చెందిన సర్పంచ్, ఆత్మకమిటీ ఛైర్మన్‌కు మధ్య విబేధాలు ఉండటంతో పంచాయతీ భవనం శంకుస్థాపన చేయకుండా వెనుదిరిగారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలే కానీ వర్గాల పోరుతో పైతెర గ్రామం అభివృద్ధికి నోచుకోక అల్లాడుతుంది.


అధ్వానంగా ఉన్న మురుగు కాల్వలు


శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్

ఆలయంలో భక్తుల సందడి


ఆలయం వద్ద భక్తుల సందడి

చిలప్‌చేడ్: మండలంలోని చిట్కుల్ సమీపంలోని చాముండేశ్వరీ ఆలయం వద్ద నూతన సంవత్సరం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి తరలి వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది.

ఘనంగా మల్లికార్జున స్వామి ఉత్సవాలు


బోనాలతో వస్తున్న భక్తులు

నర్సాపూర్‌రూరల్,జనవరి 1: మండలంలోని గొల్లపల్లిలో కేతకిమల్లికార్జున స్వామి వార్షికోత్సవ ఉత్సవాలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఉత్సవ నిర్వహకులైన రాధ,మల్లేశంగౌడ్ దంపతుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో పాటు అగ్నిగుండాలు, బోనాల ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు గొల్లపల్లి గ్రామంతో పాటు సమీప గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మంగళవారం మల్లికార్జున స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రాధ,మల్లేశ్‌గౌడ్ దంపతులు పేర్కొన్నారు.

'ముదిరాజులు ఆర్థికంగా ఎదగాలి'

శివ్వంపేట, జనవరి 1: ముదిరాజులు ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని ఐక్యతతో వాటిని అధిగమించాలని ముదిరాజ్ సంఘం మెదక్ హైకమిటీ సభ్యుడు పిట్లసత్యనారాయణ, నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ దిగంబర్‌రావు అన్నారు. సోమవారం దొంతిలో సమావేశం నిర్వహించారు. ముదిరాజులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం బ్యాంకులతో సంబంధం లేకుండా ఒక్కొక్కరికి 75శాతం సబ్సిడీతో రుణాలు అందజేయాలని వారు కోరారు. మండల అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

జోరుగా నూతన సంవత్సర వేడుకలు



శివ్వంపేటలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు


బీవీఆర్ఐటీ కళాశాలలో కేకును కట్ చేస్తున్న విద్యార్థినులు

నర్సాపూర్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను నర్సాపూర్ పట్టణంలో ఎంతో ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం నుంచే దుకాణాల వద్ద కేక్‌ల కొనుగోలు చేసి అర్ధరాత్రి వరకు సంబురాలలో నిమగ్నమయ్యారు. పిల్లలు, యువత కొందరు తమ ఇళ్లపైనే ప్రత్యేకంగా పాటలు పెట్టుకుని రకరకాలా వంటకాల రుచులు చూస్తూ కూల్ డ్రింక్సు సేవిస్తూ అర్ధరాత్రి వరకు పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. మద్యం ప్రియులు మాత్రం మద్యం సేవిస్తూ ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. 12గంటలకు కేకు కట్ చేసి కేరింతలు కొడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బీవీఆర్ఐటీ విద్యార్థుల సంబురాలు

నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా హాస్టల్‌లో ఉండే విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి సమయంలో కేకు కట్ చేసి ఒకరికొకరు ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కౌడిపల్లిలో

కౌడిపల్లి,జనవరి 1: కౌడిపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను యువకులు ఉత్సాహంగా జరుపుకున్నారు. టపాసులు కాల్చి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. . సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా మహిళలు ఉదయాన్నే ఇంటి ముందర రంగురంగులతో నూతన సంవత్సరం స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. దీంతో వీధులన్ని రంగురంగులతో ప్రత్యేకంగా కనిపించాయి.

శివ్వంపేటలో

శివ్వంపేట,జనవరి1:నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. యువకులు, పిల్లలు, పెద్దలతో పాటు మహిళలు కూడా కేకులను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలు జరుపుకున్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు

• అక్రమ డబ్బాలు తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం


రోడ్డుపై అక్రమంగా వెలసిన డబ్బాలు

కౌడిపల్లి, జనవరి 1: వెల్మాకన్న రోడ్డుపై అక్రమంగా వెలసిన డబ్బాలను వెంటనే తొలగించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ నెల రోజులు గడుస్తున్నా డబ్బాలను తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆదేశించినా, అక్రమంగా వెలసిన డబ్బాలను తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు పోలీసు అధికారులు వ్యవహరించడం ఏమిటని స్థానికులు నానా రకాలుగా విమర్శలు గుప్పిస్తున్నారు. వెల్మాకన్న నుంచి కౌడిపల్లికి ప్రతినిత్యం వందలాది వాహనాలు ఈ రోడ్డుపై నుంచే ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. వాహనాలతో నిరంతరం రద్దీగా ఉండే ఈ ప్రదేశంలో రోడ్డుపైనే అడ్డంగా డబ్బాలు పెట్టడంతో ప్రమాదాలు ఏర్పడే అవకాశాలున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే పోలీసు అధికారులకు డబ్బాలు తొలగించాలని మౌలికంగా ఆదేశించారు. కౌడిపల్లి మండల ప్రధాన కార్యాలయాలు ఉండే ప్రదేశానికి సమీపంలోనే ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్ చేస్తే మారుమూల గ్రామాలలో ఏ విధంగా అమలు చేస్తారని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి వెంటనే వెల్మాకన్న రోడ్డుపై వెలసిన డబ్బాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

సునీతారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నర్సాపూర్, జనవరి 1:నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డికి నర్సాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సాయంత్రం నర్సాపూర్ ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, సర్పంచ్ వెంకటరమణారావు, మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, ఇబ్రహీంబాద్ సర్పంచ్ జితేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సురారంనర్సింలు, మాజీ ఎంపీటీసీలు సత్యంగౌడ్, జీవన్‌రెడ్డి, రాజు హైదరాబాద్‌లోని సునీతారెడ్డి స్వగృహానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.


మాజీ మంత్రి సునీతారెడ్డికి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆరుతడి పంటల సాగు.. లాభాలు బాగు

- జోరుగా బిందుసేద్యంతో పంటల సాగు
- చెరకు, కూరగాయలపై రైతుల ఆసక్తి

వెల్దుర్తి, జనవరి 1: ఆరుతడి పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. నీటి పొదుపు కోసం కొందరు రైతులు, నీరు అంతంత మాత్రంగానే ఉన్నా మరికొంత మంది రైతులు జోరుగా ఆరుతడి పంటలైన మొక్కజొన్న, కూరగాయలు, చెరకు పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు. వెల్దుర్తి మండల వ్యాప్తంగా మంగళపర్తి, యశ్వంత్‌రావుపేట, ఎంజలాల్‌పూర్, రామంతాపూర్, అచ్చంపేట, వెల్దుర్తిలలో కూరగాయల పంటను సాగు చేస్తున్నారు. ఈ ఆరుతడి పంటల్లోనే సాగు విస్తీర్ణం తగ్గి అంతరించిపోతున్న చెరకు పంటను సైతం సాగు చేస్తున్నారు. కాల క్రమేణా చెరకు సాగు విస్తీర్ణం తగ్గుతుందనుకున్న క్రమంలో తాము కొన్న భూముల్లోనే చెరకును విత్తుకుంటూ అంతర్ పంటగా కూరగాయలను సాగు చేస్తున్నారు. చెరకును సాగు చేస్తే ఏడాదికి ఒకటే పంట చేతికొస్తుందని, జనవరి మాసం నుంచి మే మాసం వరకు ఐదు మాసాల్లో 15 రోజులకోసారి పంటకు నీరుపారిస్తే పంట ఎదుగుతుందని రైతులు తెలిపారు. జూన్ మాసంలో వర్షాలు ప్రారంభం కావడంతో పంట సాగు మరింత సాగువుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఒకానొక దశలో చెరకు పంట ఎండినా, నీటి వసతి ఏర్పడిన అనంతరం మందులు చల్లి మళ్లీ పంటను దక్కించుకోవచ్చునని రైతులు తెలిపారు. తద్వారా పెట్టుబడులు నష్టపోకుండా పంట దిగుబడి వచ్చి లాభాలు ఆర్జిస్తామన్నారు. కూరగాయల సాగుపై లాభాలు బాగున్నాయని చిన్నా, సన్నకారు రైతులు తెలిపారు. పొలం ఎక్కువగా ఉండి నీటి వసతి లేని రైతులు ఉన్న పొలంలోనే బీరకాయలు, మొక్కజొన్న, దోస, టమాటా, ఆకుకూరలను పండిస్తున్నారు. భూమి తక్కువగా ఉండి నీరు ఎక్కువగా ఉన్న రైతులు పెద్ద ఎత్తున కూరగాయలు సాగు చేస్తూ లాభాల బాటలో ముందుకెళ్తున్నారు. ఆరుతడి పంటల సాగుకు ఏ పంటలకైనా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు రైతులు అర్జిస్తున్నారు. కూరగాయల సాగులో ఏ పంట వేసినా కొన్ని పంటలు మూడు నెలలు, మరికొన్ని పంటలు 70 రోజుల్లోనే చేతికందడం వల్ల నిత్యం మార్కె-



సాగు చేసిన బీరకాయ పంట



పొలంలో నాటుతున్న చెరకు పంట

చెరకు పంటతో మంచి లాభాలు

— దుర్గయ్య, రైతు యశ్వంత్‌రావుపేట



చెరకు పంట ద్వారా మంచి లాభాలు పొందుతామని, ఏడాదికి ఒక పంటైనా ఎలాంటి నష్టం ఉండదని, పైగా నీటి పొదుపు ఆదాగా ఉంటుందన్నారు. నీటి ఆదాతో పాటు బెల్లం తయారీ లేదా చెరకు ఫ్యాక్టరీకి తరలించినా మంచి లాభాలు వస్తాయని తెలిపారు.

. కూరగాయల సాగుతో లాభాలు

—బాలమణి, మహిళా రైతు ఎంజలాల్‌పూర్



కూరగాయల సాగుతో లాభాలు వస్తాయని, ఉన్న రెండెకరాల పొలంలో బోర్లు వేసి ఎంతో నష్టపోయామన్నారు. బోర్లలో కొద్దిగా నీరు పడడంతో కూరగాయలు సాగు చేస్తున్నామని, దోస, బీరలను మార్కెట్‌కు తరలించి లాభాలు పొందుతున్నామన్నారు.

హిందూ, ముస్లింల ఐక్యత కోసం పాదయాత్ర

- మధ్యప్రదేశ్ నుంచి కన్యాకుమారి వరకు



పాదయాత్రగా వెళ్తున్న సురేశ్‌కుమార్

వెల్దుర్తి, జనవరి 1: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉసంగాబాద్ జిల్లా బీభరయ్య గ్రామం నుంచి ఓ వ్యక్తి కన్యాకుమారిలోని రామసేతుకు పాదయాత్ర ప్రారంభించారు. 2 వేల కిలోమీటర్లు ఉన్న ఈ యాత్రను హిందూ, ముస్లింలు అంతా భారతీయులమే అని చాటి చెప్పేందుకే ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సురేశ్‌కుమార్ రఘువంశీ తెలిపారు. రాష్ట్రీయ జాతీయ సంఘం, కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తగా డిసెంబరు 1న తన యాత్ర ప్రారంభించానని తెలిపారు. ఇప్పటికే వెయ్యి కిలోమీటర్లు నడిచానని వెల్దుర్తి మండల మాసాయిపేటలో గల 44వ జాతీయ నంబర్ రహదారిపై సురేశ్‌కుమార్ రఘువంశీ తెలిపారు. హిందువులు, ముస్లింలు అంతా సమానమేనని ఈ పాదయాత్ర ఉద్దేశమని వారు ఐక్యంగా ఉండేందుకు రామసేతులోని రాముడిని వేడుకోనున్నట్లు తెలిపారు. రోజుకు 40 కిలోమీటర్ల చొప్పున పాదయాత్ర నిర్వహిస్తున్నానని, జనవరి మాసంలో తన పాదయాత్ర పూర్తయి ఫిబ్రవరిన స్వామి వారిని దర్శించుకుంటానని తెలిపారు.

ఇంటింటా అందమైన 'రంగవల్లు'లు



ఇంటి ముంగిట వేసిన అందమైన రంగవల్లులు



చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ రమ

తూప్రాన్, జనవరి 1: నూతన ఆంగ్ల సంవత్సరాది 2018 ఆరంభమైంది. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇంటింటా అందమైన రంగవల్లులు ఆలంకరించారు. తూప్రాన్ పట్టణంలో ఏ ఇంటా చూసిన రంగురంగుల ముగ్గులు దర్శనమిచ్చాయి.

ఇంటి ముంగిట అందమైన ముగ్గులు వేసి, రకరకాల రంగులు అద్దారు. చూపరులను ఆకట్టుకునే ముగ్గులతో అందమైన రంగవల్లులు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేసిన ముగ్గులు ఆకర్షణగా కనిపించాయి.అర్ధరాత్రి 12 దాటిన తర్వాత బాణసంచాలు కాల్చారు.

కొత్త సంవత్సంలో ' నయా జోష్'

తూప్రాన్ పట్టణంలో నూతన సంవత్సరం సందర్భంగా 'నయాజోష్' కనిపించింది. కేక్‌లు కట్ చేయడం, విందులు, మందు పార్టీలు చేసుకోవడం కనిపించింది. ఆదివారం అర్ధరాత్రి డిసెంబర్ 31 ముగిసి, 2018కి స్వాగతం పలికే సమయంలో కేరింతలతో హంగామా చేశారు. అర్ధరాత్రి సమయంలో తూప్రాన్ పట్టణంలోని రోడ్లన్నీ కేరింతల జోష్‌లో మునిగిపోయాయి. టపాసులు కాల్చడం, కేకలు వేయడంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

వెల్దుర్తిలో

వెల్దుర్తి, జనవరి 1: వెల్దుర్తి మండల వ్యాప్తంగా 2017కు వీడ్కోలు చెప్పి 2018 కొత్త సంవత్సరం సంబరాల్లో విద్యార్థులు, యువకులు మునిగితేలారు. అర్ధరాత్రి 12 దాటిన తర్వాత బాణసంచాలు పేలుస్తూ 2018 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు.

చేగుంటలో

చేగుంట, జనవరి 1: మండలకేంద్రమైన చేగుంట, నార్సింగిలతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి నుంచి జరుపుకున్నారు.చర్చిలో ఎంపీపీ అల్లిరమ హాజరై కేక్‌ను కట్ చేశారు.

గవర్నర్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

తూప్రాన్, జనవరి1: రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహ్మాన్ దంపతులను విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలిసి అభినందనలు తెలిపారు. తూప్రాన్ మండలం నర్సంపల్లికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహనాయక్ నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నర్సింహన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



గవర్నర్ దంపతు-లను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థి సంఘ నాయకుడు నర్సింహనాయక్

ఘనంగా నర్సారెడ్డి జన్మదిన వేడుకలు

తూప్రాన్, జనవరి1: తూప్రాన్ పట్టణంలో ఆర్డీసీ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూప్రాన్ పట్టణంలోని ఐబీలో కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఆనంతరం హాస్పిటల్‌లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ శ్రీశైలంగౌడ్, సర్పంచు శివ్వమ్మ, ఫాక్స్ వైస్ చైర్మన్ దీపక్‌రెడ్డి, మాజీ సర్పంచు కమ్మరి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ పల్లెర్ల రవీందర్‌గుప్త, టీఆర్ఎస్ నాయకులు నాగరాజుగౌడ్, సతీష్‌చారి, అనిల్‌కుమార్, సమీర్, ఆంజి పాల్గొన్నారు. అలాగే మనోహరాబాద్ మండల కేంద్రంలో నర్సారెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మహీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, జావిద్ పాషా, శేఖర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, గణేష్‌గౌడ్, ధర్మేందర్, శంకర్, నరేన్‌రెడ్డి, శ్రీనివాస్, సురేష్‌కుమార్, కుమార్‌గౌడ్, దశరథ, మున్వర్, నానిగౌడ్, నర్సింలు పాల్గొన్నారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఘన సన్మానం

మనోహరాబాద్ (తూప్రాన్), జనవరి1: మనోహరాబాద్ మండలం దండుపల్లికి చెందిన కోనేరు రవికుమార్‌ను పలువురు ఘనంగా సన్మానించారు. సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కోనేరు రవికుమార్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన రవికుమార్‌ను సోమవారం ఇంటి వద్ద పలువురు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఇందులో టీఆర్ఎస్‌మండల పార్టీ అధ్యక్షుడు ర్యాకలశేఖరగౌడ్, మైనారిటీ నాయకులు సత్తార్ ఉన్నారు.

చేగుంటలో ముత్యంరెడ్డి జన్మదిన వేడుకలు

చేగుంట, జనవరి 1: మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జన్మదిన వేడుకలను చేగుంటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ చౌరస్తా వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద జన్మదిన కేక్‌ను మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి కట్ చేశారు. చేగుంట మండల ప్రజలు తనను ఎంతగానో ఆదరించారని, చేగుంట ప్రజల రుణం అభివృద్ధి చేయడం ద్వారానే తీర్చుకుంటానని ముత్యంరెడ్డి పేర్కొన్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నవీన్, భాస్కర్, శ్రీనివాస్, గోవిందరెడ్డి, ఆగమయ్య, గణేష్, రాజు, శ్రీనివాస్, రామారవు, జగతితో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కొత్త వేడుకలు



సంగారెడ్డిలోని ఓ ఇంటి ముంగిట న్యూ ఇయర్ ముగ్గులు వేస్తున్న చిన్నారులు

సంగారెడ్డి అర్బన్, జనవరి 1: సంగారెడ్డిలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, దాబాలు యువతతో కళకళలాడాయి. వినియోగదారులను ఆకట్టుకునేందుకు పలు హోటళ్లు, బేకరీలు డిస్కౌంట్లు ప్రకటించి విక్రయించాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు కేక్‌లు కొనుగోలు చేశారు. అర్ధరాత్రి పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ.. కేకులు కట్ చేశారు. యువత వాట్సాప్, ఫేస్‌బుక్‌ల ద్వారా దూరంగా ఉన్న మిత్రులకు మేసేజ్‌ల రూపంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయాల్లో భక్తుల రద్దీ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సంగారెడ్డిలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణ శివారులోని శ్రీవైకుంఠపురం, బాలాజీనగర్‌లోని వేంకటేశ్వరాలయం, ప్రశాంత్‌నగర్‌లోని సాయిబాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాకుండా పలు పర్యాటక ప్రదేశాల్లో సరదాగా గడపడానికి తరలి వెళ్లారు. సంగారెడ్డిలోని ఇళ్ల ఎదుట మహిళలు ఉదయం రంగులతో ముగ్గులు వేశారు.





సంగారెడ్డి శివారులోని శ్రీవైకుంఠపురంలో భక్తుల రద్దీ, సంగారెడ్డిలోని ప్రశాంత్‌నగర్ సాయిబాబా ఆలయంలో భక్తులు

నూతనోత్సాహం

- కొత్త ఏడాదిని స్వాగతిస్తూ సంబరాలు
- ఉదయం నుంచే దైవ దర్శనానికి బారులు
- మెదక్‌లో కిక్కిరిసిన ఆలయాలు
- వేడుకల్లో పాల్గొన్న నాయకులు,అధికారులు



మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న భక్తులు

మెదక్ అర్బన్, జనవరి 1: ఆలయాల్లో నూతన సంవత్సర సందడి నెలకొంది. ప్రజల్లో భక్తిభావం వెల్లివిరిసింది. జిల్లా వ్యాప్తంగా ఆలయాలన్నీ కిక్కిరిసిపోయాయి. కొత్త సంవత్సరంలో శుభం చేకూరాలని కోరుకుంటూ ప్రజలు భగవంతుడిని కోరుకున్నారు. రాత్రంతా సంబురాల్లో మునిగి తేలిన యువత సోమవారం ఉదయమే దైవ దర్శనం కోసం బారులు తీరారు. ఇళ్ల ఎదుట అందమైన ముగ్గులు వేశారు. జిల్లాలో పలు చోట్ల నాయకులు, అధికారులు వేడుకల్లో పాల్గొన్నారు.

జోరుగా మాంసం, కేకుల విక్రయాలు

జిల్లాలో మాంసం, కేకుల విక్రయాలు ఘనణీయంగా పెరిగాయి. బేకరీల నిర్వాహకులు ఉదయం నుంచే రంగు రంగుల కేకులను తయారుచేసి అమ్మారు. జిల్లా కేంద్రంలో ఒక్కరోజే పది వేల కేకుల వరకు అమ్ముడుపోయాయి.

రంగవల్లులతో ఘన స్వాగతం

కొత్త సంవత్సరానికి మహిళలు అందమైన రంగవల్లులతో స్వాగతం పలికారు. తెల్లవారుజాము నుంచే చలిని లెక్కచేయక యువతులు ఇళ్ల ముంగిట కళ్లాపి చల్లి ముగ్గులు వేస్తూ బిజీబిజీగా కనిపించారు. మహిళలు వేసిన ముత్యాల ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి.

కిక్కిరిసిన ఆలయాలు, చర్చిలు

జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఉదయం నుంచే దైవ దర్శనానికి బారులు తీరారు. జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరాలయం, శివాలయం, కోదండ రామాలయంలో ఆలయ అర్చకులు భాష్యం మధుసూదనాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ సీఎస్ఐ చర్చిలో రాత్రి నుంచే న్యూఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. బిషప్ ఏసీ సాల్మన్‌రాజ్ కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ బైబుల్ సూక్తులను చదివి వినిపించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనంతో చర్చి కిటకిటలాడింది.

వసతి గృహాల్లో వేడుకలు

నూతన సంవత్సర వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎస్టీ బాలుర వసతి గృహంలో మెదక్ ఆర్డీవో నగేష్, జిల్లా సంక్షేమాధికారి కోటాజీ విద్యార్థులతో కలిసి కేక్‌ను కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రణాళికలతో ముందుకెళ్తే ఎంతటి లక్ష్యాలనైనా అవలీలగా సాధిస్తారన్నారు. పట్టుదలతో చదవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డెన్ జయరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

చల్లంగా చూడు దుర్గమ్మ

పాపన్నపేట,జనవరి 1: ఏడుపాయల వనదుర్గమ్మ తల్లిని దర్శించుకునేందుకు సోమవారం వేలాది మంది తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. మంజీర పుణ్యజలాల్లో స్నానమాచరించిన అనంతరం భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం పోసి మహిళలు మొక్కులు తీర్చుకోగా పురుషులు తలనీలాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వేల సంఖ్యలో భక్తులు ఏడుపాయలకు వచ్చారు. ఆలయ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు డైరెక్టర్లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



వనదుర్గ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు



ఎస్టీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి కేక్‌ను కట్ చేస్తున్న ఆర్డీవో నగేష్, సంక్షేమాధికారి కోటాజీ

ఆధ్యాత్మికం.. ఆహ్లాదం



సిద్దిపేటలోని వేంకటేశ్వరాలయంలో భక్తులు



కోమటి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన జారుడు బండ వద్ద చిన్నారుల కోలాహలం

- నూతన సంవత్సర తొలిరోజు కిక్కిరిసిన ఆలయాలు
- పర్యాటక కేంద్రాల్లో భారీగా రద్దీ
- సిద్దిపేట కోమటి చెరువుకు బారులు తీరిన జనం
- కొత్త వాహనాలకు పెరిగిన గిరాకీ
- సినిమా హాళ్లకు పోటెత్తిన ప్రేక్షకులు
- సోషల్ మీడియాలో శుభాకాంక్షల వెల్లువ



కోమటి చెరువులో బోటింగ్ చేస్తున్న సిద్దిపేట వాసులు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, జనవరి 1: కొత్త సంవత్సరంలో తొలిరోజును జిల్లా ప్రజలు ఆనందంగా, ఆహ్లాదంగా, ఆధ్యాత్మికంగా ఆస్వాదించారు. గతేడాది జ్ఞాపకాలను తలుచుకుంటూ కొత్త ఏడాదికి సంతోషంగా స్వాగతం పలికారు. గతంలో ఎన్నడూ లేనంతగా వేడుకలను నిర్వహించారు. మొదటి రోజు సంతోషంగా గడిపితే ఏడాదంతా అదే ఉత్సాహం ఉంటుందనే భావనను వ్యక్తపరిచారు.



సిద్దిపేటలో సినిమా థియేటర్ వద్ద ప్రజల సందడి

ఆలయాల్లో పోటెత్తిన జనం

ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటేత్తారు. ఈ ఏడాదిలో నిర్వహించ తలపెట్టిన పనుల గురించి, తమ వ్యక్తిత్వం గురించి, అలవాట్లలో మార్పులు, చేర్పులపై ప్రతిజ్ఞలు చేశారు. జిల్లాలోని ప్రధాన ఆలయాలైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం, నాచగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, పొట్లపల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయం, వర్గల్ సరస్వతీ మాత ఆలయం, కొండపోచమ్మ ఆలయం, అనంతసాగర్ సరస్వతీ క్షేత్రం, సిద్దిపేట కోటిలింగేశ్వరాలయం, వేంకటేశ్వరాలయం, సాయిబాబా ఆలయాలు కిక్కిరిసాయి. వేలాది మంది తమ కుటుంబ సభ్యులతో కలిసి తొలిరోజున దేవుళ్లను దర్శించుకుని తరించారు. పలు చర్చిలు కూడా కళకళలాడాయి.



కొమురెల్లి మల్లన్న ఆలయ పరిసరాలలో భక్తజనసందోహం

ఆహ్లాదం.. వినోదం

సిద్దిపేటలోని కోమటిచెరువు మినీ ట్యాంక్‌బండ్‌కు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. పార్కింగ్ స్థలంలో వాహనాలు కిక్కిరిసిపోయాయి. చెరువు కట్టపై ఉన్న లవ్ సిద్దిపేట చిహ్నం వద్ద ఫొటోలు దిగేందుకు పోటీపడ్డారు. అడ్వెంచర్ పార్కు, ఇతర ఆటల్లో చిన్నారులు మునిగితేలారు. టూరిజం ఆధ్వర్యంలో ఉన్న పడవల్లో షికార్లు చేశారు. కొంతమంది కోమటిచెరువుపై వనభోజనాలకు వచ్చినట్లు ఆహార పదార్థాలు వెంట తెచ్చుకొని తిన్నారు. విధంగా శనిగరం ప్రాజెక్టును చూసేందుకు కూడా తరలి వెళ్లారు. మరికొందరు హైదరాబాద్, వరంగల్, మెదక్ తదితర పట్టణాలకు ఆనందంగా గడిపేందుకు బాటపట్టారు. ఇక జిల్లాలోని సినిమా హాళ్లు సైతం కిక్కిరిసిపోయాయి.

సోషల్ మీడియా వేదికగా..

గడిచిన ఏడాదిలో కొత్త యాప్‌లు, వెబ్‌సైట్‌లు రూపొందించడంతో వాటి ఆధారంగా తమ మిత్రులకు శుభాకాంక్షలను తెలిపారు. ఇంట్లో కూర్చునే పెద్ద ఎత్తున సంబరాల్లో మునిగి తేలినట్లుగా గ్రాఫిక్స్‌తో ఫొటోలు, వీడియోలు సిద్ధం చేసి వాట్సాప్, ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. బంధాలు, అనుబంధాలు, కొత్త ఏడాదిలో జరగాల్సిన పనులు, ఇతర అంశాల గురించి సోషల్ మీడియాలోనే చర్చలు జరిగాయి.

వాహనాల కొనుగోలుకు ఆసక్తి

ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను సోమవారం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించారు. సాధారణంగా ఒక వాహనాన్ని కొనుగోలు చేసి దానిని విక్రయించే సమయంలో వాహన మోడల్ సంవత్సరం గురించి ఆరా తీస్తారు. అంతేగాని ఆ సంవత్సరంలో ఏ నెలలో కొన్నారనే విషయాన్ని పెద్దగా పట్టించుకోరు. దీనితోనే ఆ బండికి ధరను కూడా నిర్ణయిస్తారు. అందుకే జనవరి ఒకటో తేదీనే వాహనాన్ని కొనుగోలు చేయాలనే ఆసక్తితో షోరూంలకు తరలివచ్చారు. అంతేకాకుండా కొత్త సంవత్సరం ప్రారంభం రోజున కొత్త వాహనం కొనుగోలు చేయాలనే తపనతో వాహనాలను కొనుగోలు చేశారు.

కిక్కిరిసిన మల్లన్న ఆలయం

చేర్యాల: కొమురవెల్లి మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు సోమవారం వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. నూతన సంవత్సరంలో శుభాలు కలగాలని, విజయాలు చేకూరాలని మనసారా వేడుకున్నారు. ప్రసాదాల విక్రయం, గదుల అద్దె, ఆర్జిత సేవల ద్వారా సుమారు రూ.6లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ వర్గాలు తెలిపాయి.

మల్లన్నను దర్శించుకున్న కోదాడ జడ్జి

కొమురవెల్లి మల్లికార్జునస్వామిని సూర్యాపేట జిల్లా కోదాడ జడ్జి ప్రియాంక సోమవారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. అభిషేకం, అర్చన పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు స్వామి వారి ప్రసాదం అందించి ఆశీర్వదించారు.

విద్యాధరికి పోటెత్తిన భక్తజనం

వర్గల్, జనవరి 1 : వర్గల్ విద్యాధరి అమ్మవారి దర్శనం కోసం ఆలయం వద్ద సోమవారం భక్తులు బారులు తీరారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయంలో ఉదయం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో సరస్వతీ అమ్మవారికి విశేష అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలతో పాటు ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాల వివరాలు తెలిపే 2018 క్యాలెండర్, పెన్నులను భక్తులకు అందజేశారు. భక్తులు క్షేత్రంలోని లక్ష్మీగణపతి, శనైశ్చర, స్వయంభు శంభులింగేశ్వర ఆలయాలను కూడా దర్శించుకున్నారు. భక్తుల రద్దీ వల్ల క్యూ లైన్ల కోసం బారికేడ్లు ఏర్పాటు చేశారు. క్షేత్రాన్ని సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

రాంపూర్ ఆలయానికి భక్తుల తాకిడి


తొగుట, జనవరి 1 : తొగుట రాంపూర్ కోటిలింగాల ఆలయంలో రాంపూర్ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి 1100 కిలోల నువ్వుల నూనెతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులు మాధవానంద సరస్వతీ స్వామి తీర్థప్రసాదాల వితరణ చేసి ఆశీర్వదించారు.



సిద్దిపేటలో సాయిబాబాకు మొక్కులను సమర్పించుకుంటున్న మహిళలు



వర్గల్‌లో భక్తులతో కిటకిటలాడుతున్న విద్యాధరి సరస్వతీ ఆలయం



కోమటి చెరువు కట్టపై గుర్రపు స్వారీ చేస్తున్న యువతి, కట్టపై ఉన్న బతుకమ్మ విగ్రహం వద ఫొటోలు దిగుతున్న చిన్నారులు, సిద్దిపేట కోమటి చెరువు కట్టపై జనం సందడి, 'లవ్ సిద్దిపేట' వద్ద సెల్ఫీ దిగుతున్న కుటుంబీకులు

Jitu Rai is associated with which sports?

General Awareness

1. The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…
1) Jammu 2) Mumbai 3) Mysore
4) Tirupati 5) Imphal

2. The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…
1) S.V.University, Tirupati
2) Osmania University, Hyderabad
3) Jadavpur University, Kolkata
4) Anna University, Chennai
5) None of the above

3. Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?
1) Magnus Carlsen
2) Vladimir Kramnik
3) Fabiano Caruana
4) Viswanathan Anand
5) None of the above

4. Who is the new President of Liberia?
1) Ellen Johnson Sirleaf
2) George Weah
3) Emmerson Mnangagwa
4) Muhammadu Buhari
5) Jacob Zuma

5. Who is the Deputy Chief Minister of Gujarat?
1) Manish Sisodia
2) Nirmal Kumar Singh
3) Sushil Kumar Modi
4) Keshav Prasad Maurya
5) Nitinbhai Patel

6. Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?
1) Antonio Guterres
2) Jim Yong Kim
3) Christine Lagarde
4) Roberto Azevedo
5) Klaus Schwab

7. Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?
1) Andhra Pradesh 2) Telangana
3) Karnataka 4) Tamil Nadu 5) Kerala

8. Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?
1) Switzerland 2) Argentina 3) Brazil
4) Portugal 5) Germany

9. Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?
1) Priyanka Chopra
2) Deepika Padukone
3) Anushka Sharma
4) Parineeti Chopra
5) None of the above

10. 25th National Children's Science Congress (27-31 December 2017) was held in…
1) Ahmedabad, Gujarat
2) Mumbai, Maharashtra
3) Jaipur, Rajasthan
4) Bhopal, Madhya Pradesh
5) None of the above

11. Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?
1) Kumi Naidoo (South Africa)
2) Takehiko Nakao (Japan)
3) Jin Liqun (china)
4) K.V.Kamath (India)
5) None of the above

12. Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?
1) Vinay Sahasrabuddhe
2) Banwarilal Purohit 3) Vajubhai Vala
4) P. Sathasivam 5) C.Vidyasagar Rao

13. Jitu Rai is associated with which sports?
1) Badminton 2) Hockey 3) Cricket
4) Tennis 5) None of the above

14. Which of the following countries is NOT a member countries of BIMSTEC?
1) India 2) Nepal 3) China
4) Myanmar 5) Bhutan

15. Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
1) Bibek Debroy 2) Rajiv Kumar
3) N.K.Singh 4) Sumita Misra
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?
1) China 2) India 3) Brazil
4) Russia 5) None of the above

17. Who is Jai Ram Thakur?
1) The Chief Minister of Gujarat
2) The Chief Minister of Jharkhand
3) The Chief Minister of Haryana
4) The Chief Minister of Assam
5) The Chief Minister of Himachal Pradesh

18. Who is the author book "Age of Anger: A History of the Present"?
1) Salman Rushdie 2) Arundhati Roy
3) Vikram Seth 4) Pankaj Mishra
5) None of the above

19. Which of the following is NOT one of the official languages of United Nations?
1) English 2) Chinese 3) Hindi
4) French 5) Russian

20. In OPEC, E stands for…
1) Economic 2) Energy 3) Exporting
4) Essential 5) None of the above

21. Which country uses "Baht" as its currency?
1) Japan 2) Thailand 3) South Korea
4) Malaysia 5) None of the above

22. Which of the following is related to Chess?
1) ATP Rankings 2) FIFA Rankings
3) ICC Rankings 4) FIDE Rankings
5) None of the above

23. Who is Thomas Bach?
1) The President of ICC
2) The President of FIFA
3) The President of IOC
4) The President of FIH
5) The President of FIDE

24. Find the incorrect pair?
(International Organization and Head Quarters)
1) UNICEF : New York
2) UNESCO : Paris
3) UNCTAD : Geneva
4) UNEP : Nairobi
5) UNIDO : Brussels

25. The World Inequality Report 2018 published by
1) World Economic Forum
2) International Monetary Fund
3) World Bank Group
4) World Inequality Lab
5) None of the above

26. Who is the new Director General of Police of Andhra Pradesh?
1) J.V.Ramudu
2) N.Sambasiva Rao
3) Dr M.Malakondaiah
4) R.P.Thakur 5) None of the above

27. Keoladeo National Park is located in which state?
1) Gujarat 2) Rajasthan
3) Madhya Pradesh 4) Karnataka
5) None of these

28. Find the incorrect one?
1) National Doctors Day : July 1
2) National Teachers Day : September 5
3) National Engineers Day : September 15
4) National Farmers Day : December 23
5) National Voters Day : January 26

29. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000
4) 2001 5) None of these

30. Audrey Azoulay (France) is the Director General of …
1) United Nations Development Programme (UNDP)
2) United Nations Environment Programme (UNEP)
3) United Nations Childrens' Fund (UNICEF)
4) United Nations Industrial Development Organization (UNIDO)
5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)

31. National Dairy Research Institute (NDRI) is located in which state?
1) Uttar Pradesh 2) Gujarat
3) Haryana 4) Madhya Pradesh
5) None of these

32. Which of the following is not a capital city of a country?
1) Buenos Aires 2) Rio de Janeiro
3) Santiago 4) Caracas 5) Havana

33. The world's tallest and longest glass bridge has opened in which country?
1) Russia 2) China 3) Japan
4) Brazil 5) None of the above

34. The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

35. Which of the following is NOT an Indian Private Sector Bank?
1) Yes Bank 2) Bandhan Bank
3) IDFC Bank
4) DBS Bank
5) DCB Bank



A.Ravi Prakash Reddy
Senior Faculty

36. Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?
1) Andhra Pradesh
2) Tamil Nadu
3) Kerala
4) Karnataka 5) Telangana

37. Which of the following organization published the 'Crime in India 2016' report?
1) Central Bureau of Investigation (CBI)
2) Central Industrial Security Force (CISF)
3) National Crime Records Bureau (NCRB)
4) National Investigation Agency (NIA)
5) None of the above

38. Jayant Rikhye is the CEO of…
1) HSBC India
2) Citigroup India
3) Standard Chartered India
4) BNP Paribas India
5) None of the above

39. The current member countries of World Trade Organization (WTO)?
1) 193 2) 189 3) 168 4) 164
5) None of these

40. Winter Olympic Games 2018 will be held in
1) Vancouver, Canada
2) Sochi, Russia
3) Pyeongchang, South Koprea
4) Tokyo, Japan
5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్పచర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్
సెంటర్, గుంటూరు.

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువు కాటకాలు ఉద్భవిస్తాయని, అధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారెన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి



జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.

భారతదేశ జనాభా

జనాభపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారతదేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారతదేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్‌లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపరమైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

టిఆర్‌టి - 2017

పర్స్‌పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్ట్‌లను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.

తేట తెలుగు

కనికరం = దయ

జిత్తు = మాయ

అర్కుడు = సూర్యుడు

మదం = గర్వం


పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి

1.మురళి 4. క్షామం

2. నివాసం 5. తటాకం

3. అప్పు 6. భారం




పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్థమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను ఛేధించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం ఛేధించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్లు రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....

సామెతలు

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!





చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

- స్వామి వివేకానంద




పొడుపు కథలు

తోకలేని పిట్ట తొంభై ఆమడలు తిరిగింది.


ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.



కింది బొమ్మలోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest

పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరవు 5. చెరువు 6. బరువు

చెప్పగలరా? : ARTIST

పొడుపు కథలు : ఉత్తరం, చీపురు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR Inorbit Mall 10.00,1.05,4.10,7.15,10.20
PVR RK Complex బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR Central Mall 10.05,1.25,4.20,7.55,10.50
PVR Froum Mall 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30
INOX 10.00,1.40,4.15,7.20,10.40
Cinemas Ameerpet 11.30,1.30,7.45,10.45
Cinemas Shameerpet 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis Kukatpally 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis CCPL Malkajgiri 9.45,1.10,3.55,7.55,10.15
Cinépolis Attapur 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
Asian 10.30,1.40,4.20,7.30,10.20
Asian Multiplex కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20
Asian Cinepride మూసాపేట - 11.30,2.30,6.30,9.30
Asian 10.45,1.40,4.20,7.35,10.10
Asian Radhika 10.45,1.40,7.35,10.15
Asian Shiva Ganga ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
BVK Multiplex 11.00,1.45,4.45,7.45,10.45
Asian Shah Shahenshah చింతల్ - 2.15,9.15
Asian శ్రీదేమి మాల్ - హన్మకొండ
Geetha Asian ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజిని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ

విజయవంతమైన 2వ వారం



శాంతి
70 ఎ/సి - నారాయణగూడ
11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

PRASADS	10.00,3.30,8.40,11.15	Cinemas AMEERPET	11.15,8.00,10.40	T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00	Cinetown	మియాపూర్ - 2.30,6.00,9.15
PVR INORBIT MALL	10.40,5.25,8.10,10.50	Cinemas SHAMEERPET	శామీర్‌పేట్ - 1.30,7.30	ASIAN CINE SQUARE UPPAL	10.45,1.50,4.50,7.40,10.40	TIVOLI SECUNDERABAD	సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
PVR BK COMPLEX	బంజారాహిల్స్ - 1.50,10.50	Cinépolis KUKATPALLY	ఎ/సి - 11.10,4.50,10.30	ASIAN CINEPRIDE	11.30,2.45,6.30,9.45	BVK MULTIPLEX	11.00,1.45,7.45,10.00
PVR CENTRAL MALL	పంజాగుట్ట - 11.00,7.40,10.30	Cinépolis	ఎ/సి - 11.10,4.50,10.30	ASIAN MULTIPLEX KUKATPALLY	- 11.00,1.50,4.50,7.40	ASIAN SHAH SHAHENSHAH	చింతల్ ఎ/సి - 6.30PM
PVR FROUM MALL	10.15,1.35,4.25,8.00,10.50	Cinépolis ATTAPUR	10.30,1.20,3.40,7.15	ASIAN	అత్తాపూర్ - 1.50,7.45,10.40	ASIAN CINEMAS	10.45,1.50,4.35,7.40,10.20
INOX	ఎ/సి - 2.00,5.20,10.30	Cine Planet	- 10.40,1.50,4.50,7.40,10.30	ASIAN RADHIKA	కాప్రా - 1.50,4.45,7.45	GEETHA ASIAN	10.50,1.45,4.40,7.30,10.20
INOX	కాచిగూడ - 1.15,7.20	MIRAJ	ఎ/సి - 10.45,4.15,11.00	ASIAN SHIVA GANGA	దిల్‌సుఖ్‌నగర్ - 9.00	SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి
70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి
70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.15,6.15,9.15

ASIAN LAXMI KALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30

PVR FROUM MALL **ఫోరమ్‌మాల్** - కూకట్‌పల్లి 11.00 AM

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00

ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.30 AM

వెంకటరామ 70 ఎ/సి - వరంగల్

సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం

శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్

తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట

శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

టెక్నికల్ పోలీసింగ్ వైపు దృష్టి సారించాలి

» వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ మహేందర్‌రెడ్డి

సిద్దిపేట క్రైం, జనవరి 1: టెక్నికల్ పోలీసింగ్ వైపు దృష్టి సారించాలని డీజీపీ మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం టీఎస్‌సీవోపీ మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించి, అన్ని జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 2018లో టీఎస్‌సీ ఓపీ యాప్‌లో ఒకసారి సైన్ అయిన తర్వాత అన్ని సర్వీసులు ఉపయోగించే విధంగా యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, అత్యవసరంగా స్పందించడం, నేరాలను నిరోధించడం, ట్రాఫిక్, ముందస్తుగా సమాచారం సేకరించడం, నేరాల విచారణ సర్వీసెస్ వినియోగించడంలో ఈ యాప్ దోహదపడుతుందన్నారు. అతివేగంగా నేరాలు అరికట్టే స్మార్ట్ పోలీసు ఆఫీసర్‌గా మార్చే వ్యవస్థను రూపొందించే క్రమంలో పోలీసు శాఖలోని అన్ని విభాగాల 54సర్వీసెస్‌ను ఒకే తాటిపైకి తీసుకవచ్చి ఇంటిగ్రేటెడ్ యాప్‌గా టీఎస్‌సీవోపీ మొబైల్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట సీపీ శివకుమార్, అడిషనల్ డీసీపీలు ప్రభాకర్, నర్సింహారెడ్డి, సిద్దిపేట ఏసీపీ రామేశ్వర్, హుస్నాబాద్ ఏసీపీ మహేందర్, గజ్వేల్ ఏసీపీ బాలాజీ పాల్గొన్నారు.









కొత్త బంగారులోకం...



దురలవాట్లకు స్వస్తి పలికి, నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో ముందుకెళ్దాం

మెదక్ అర్బన్, జనవరి 1: కొత్త సంవత్సరం వచ్చేసింది. కోటి ఆశలతో కొత్త కాంతులు విరిసే వేళ జీవితాలను మార్చే సోపానాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

ప్రణాళికతో ముందుకెళ్దాం

ఏ పని చేయాలన్నా సంకల్పం ఉండాలి. నూతన సంవత్సరంలో నూతన పనులకు శ్రీకారం చుట్టాలన్నా, మనకు నచ్చని విషయాలను వదిలేయాలన్నా మనస్సును నిగ్రహించుకుంటేనే సాధ్యం. కొత్త సంవత్సరంలో ముందుగా వచ్చే మూడు నెలలు పరీక్షల కాలం. దీన్ని విద్యార్థులు గుర్తించి, చదువు, ఆహారపు అలవాట్లలో పక్కా ప్రణాళిక ఎంచుకోవాలి. మార్చి, ఏప్రిల్ నెలలో పది, ఇంటర్, డిగ్రీ పరీక్షలతో పాటు ఎంసెట్, ఐసెట్ వంటి పోటీ పరీక్షలు సైతం నిర్వహిస్తారు. విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలి.

కాలంతో పాటు పరుగెత్తాలి

ప్రపంచ వేగంగా పురోగతి చెందుతోంది. ఆ వేగాన్ని అందుకునేందుకు మనం కూడా ఎప్పటికప్పుడు ఆలోచనా విధానాన్ని అప్‌డేట్ చేసుకోవాలి. నేర్చుకునే ధోరణి పెంచుకోవాలి. చుట్టూ జరుగుతున్న అంశాలపై అవగాహన పెంచుకోవాలి. సమయం లేదని, వీలు లేదనే సాకులను కట్టిపెట్టి, కొత్త విషయాలు తెలుసుకోవడంలో నిరంతరం విద్యార్థిగా ఉండి విజయం సాధించాలి.

ఒత్తిడే మన శత్రువు

మారుతున్న కాలంలో ప్రతీ ఒక్కరి జీవితాల్లో ఒత్తిడి ఒక భాగమైంది. దీన్ని ఒక శత్రువుగానే పరిగణించాలి. ఎప్పటికప్పుడు ఒత్తిడిని ఎదుర్కొనే వ్యూహాలు రచించాలి. దానిపై పైచేయి సాధిస్తే విజయం మన సొంతమవుతుంది. మంచివారితో స్నేహం చేయడం, నలుగురితో కలిసిపోవడం, పుస్తక పఠనం, యోగా, ధ్యానం ఇలాంటి వాటితో ఒత్తిడిని తరమికొట్టగలం.

ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి

ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదు. ఇప్పుడు ఎంజాయ్ చేయకపోతే మరెప్పుడు చేస్తామని పలువురు అనే మాటలు తరచూ వింటుంటాం. ఆరోగ్యం విషయంలో చాలా మంది నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇష్టమైన ఆహారాన్ని తీసుకుంటూ, ఆరోగ్యకరమైన ఆహారాన్ని మరిచిపోతారు. ఆ తర్వాత ఏదైనా ఆరోగ్య సమస్య రాగానే బెంబేలెత్తిపోతుంటారు. దీన్ని తప్పించుకునేందుకు రోజుకు ఒక అరగంటైనా వ్యాయామం చేయాలనే నిబంధన పెట్టుకోవాలి.

సానుకూల దృక్పథం

చిన్నపాటి సమస్యలకే కుంగిపోవడం మంచి లక్షణం కాదు. సమస్య వచ్చినప్పుడు సానుకూల దృక్పథంతో స్పందించాలి. ప్రతీ సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందన్న సంగతి మరిచిపోకూడదు. కష్టాలు ఎదురైనప్పుడు ఆందోళన చెందకుండా పరిష్కార మార్గాలను అన్వేషించాలి. ఆత్మీయులతో చర్చిస్తే పరిష్కారం సులభంగా పొందవచ్చు.

సమయం తిరిగిరాదు

గడిచిన రోజు రద్దు చేసిన చెక్ లాంటివి. రేపు అనేది ప్రామిసరీ నోట్ వంటిది. ఈ రోజు అనేది నగదు వంటిది. చేతిలోని డబ్బును ఎలా సద్వినియోగం చేస్తామో, అలాగే సమయాన్ని వినియోగించుకోవాలి. ప్రధానంగా చదువు, నిద్రకు సమయాన్ని కేటాయించుకోవాలి.

సెల్‌కు సమయాన్ని తగ్గించాల్సిందే

సెల్‌ఫోన్ మన జీవితంలో తప్పనిసరి. కానీ, అదే మన విలువైన సమయాన్ని వృథా చేస్తుందన్న విషయాన్ని గుర్తించాలి. ప్రతి ఒక్కరి చేతిలోనూ స్మార్ట్ ఫోన్లు ఉండడంతో ఫేస్‌బుక్, వాట్సప్, గేమ్స్, ఇతర యాప్స్‌తో పాటు స్నేహితులతో అనవసరపు కబుర్లకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారు. అలా కాకుండా అవసరానికి మాత్రమే ఫోన్ వాడితే బెటర్.

లక్ష్యంతో ముందుకెళ్లాలి

ప్రతి ఒక్కరికీ ఏదో ఒక లక్ష్యం ఉంటుంది. లేదంటే వారి జీవితం అంధకారం అవుతుంది. సాధించాలనుకున్న విషయంపై లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకెళ్లాలి. ప్రభుత్వం 2018లో వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నది. ఆయా ఉద్యోగాలకు నిరుద్యోగులు ప్రణాళిక ప్రకారం చదివితే కొలువు సొంతం చేసుకోవచ్చు.

వంటింట్లో సిలిండర్..ఆదమరిస్తే డేంజర్

జాగ్రత్తలు పాటిస్తే సరే, లేక పోతే అంతే..!



బెజ్జంకి, జనవరి 1: నిత్య జీవితంలో భాగమైన వంట గ్యాస్ వాడకంపై నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదమే. ఇంట్లో ఉండే ప్రమాదకర సిలిండర్‌పై ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి. గ్యాస్ అవసరం లేకుంటే బంద్ చేయడం మంచిది. తరుచూ సిలిండర్, స్టవ్‌ను పరిశీలిస్తు ఉండాలి. లేకుంటే నిండు ప్రాణాలు గాలిలో కలిసే ప్రమాదం ఉంది. నేడు దాదాపు ప్రతి ఇంట్లో గ్యాస్ కనెక్షన్ ఉంది. నిరుపేదలకు 'దీపం' పథకం కింద ప్రభుత్వం వంట గ్యాస్‌లు ఇస్తున్నది. ఇంట్లో భాగమైన గ్యాస్ ప్రమాదాలకు నిలయమే. ఇలాంటి గ్యాస్ వాడకంపై నియోగదారులు మెళకువలు పాటిస్తే మంచిది.

బీమాతో నష్ట నివారణ

ప్రమాదం జరిగిన వెంటనే విపత్తు నివారణ కార్యలయానికి సమాచారం ఇవ్వాలి. ఎవరికైనా ప్రమాదం సంభవిస్తే 108సహాయం తీసుకోవాలి. అత్యవసర వైద్యం కోసం ఆస్పత్రుల్లో చేర్పించాలి. మంటలు అదుపు చేసుకునేందుకు అగ్నిమాపక శాఖ అధికారులను సంప్రదించాలి. గ్యాస్ వాడకం చేస్తే వ్యక్తులు, వారి కుటుంబ సభ్యుల పేరా భీమా చేయించుకోవాలి. తక్కువ ఖర్చుతో సరఫరా నిర్వహకులే దీనిని ఏర్పాటు చేస్తారు. వ్యక్తితో పాటు ఇళ్లు, ఇతర వస్తువులకు భీమా వర్తిస్తుంది. ఇలాంటి చర్యలు తీసుకోవడంతో నష్ట నివారణ తగ్గించుకోవచ్చు.

ఈ జాగ్రత్తలు పాటించాలి

- సిలిండర్‌ను నిలువుగా పెట్టి ఉంచాలి.
- సూర్యరశ్మికి, వర్షానికి వేడి తగిలేట్లు ఉంచరాదు.
- మూసి ఉంచి బీరువాలో, అలమారులో గాని ఉంచితే ప్రమాదమే.
- గ్యాస్ సిలిండర్, రబ్బర్, ట్యూబ్, రేగ్యులేటర్ మార్చడానికి స్థలం ఖాళీగా ఉంచాలి.
- సిలిండర్ దగ్గర్లో కిరోసిన్, గుడ్డ సంచులు, కాగితాలు, ఇతర వస్తువులు ఉంచరాదు.
- సేఫ్టీక్యాప్ సిలిండర్‌కు ఉందా లేదా చెక్ చేసుకోవాలి.
- రేగ్యులేటర్ నుంచి తగు ప్రెషర్ వస్తుందో లేదో తెలుసుకోవాలి. సరైన కండిషన్‌లో ఉందా లేదా బేగ్ చేయించుకోవాలి.
- ఐఎస్ఐ అనుమతి ఉన్న పరికరాలు వాడాలి.
- గ్యాస్ స్టవ్ మొదలు, రెగ్యులేటర్, ట్యూబ్, లైటర్ అన్ని నాణ్యమైన పరికరాలు వాడాలి.
- రబ్బర్ ట్యూబ్ పాడవకుండా, పగుళ్లు రాకుండా చూసుకోవాలి.
- గ్యాస్ పొయ్యి సిలిండర్ కంటే ఎత్తులో ఉంచాలి. తరుచు పొయ్యిని శుభ్రం చేసుకోవాలి. సర్వీసింగ్ చేసిన తరువాత బర్నల్, సిమ్మర్ క్రమంలో ఉన్నాయో లేవో చెక్ చేసుకోవాలి.
- వంట గదిలో తగినంత వెలుతురు ఉండేట్లు చూసుకోవాలి.



- వంట గదిలో పూజకు సంబంధించిన దీపం తదితరాలు ఉంచరాదు.
- రిఫ్రిజిరేటర్ తదితర వస్తువులు గ్యాస్‌కు దగ్గరగా ఉంచితే ప్రమాదమే.
- ప్రెష్ రెగ్యులేటర్ బిగించడం తదితర విషయాలపై అవగాహన ముఖ్యం.
- రాత్రి పడుకునే ముందు రెగ్యులేటర్ స్విచ్ ఆఫ్ చేయాలి.

ఉండాల్సింది ఇలా

- వాణిజ్య సిలిండర్‌లో ఉండాల్సిన గ్యాస్ 19కిలోలు
- గృహ అవసరాల ఎల్‌పీజీ సిలిండర్‌లో ఉండాల్సిన గ్యాస్ 14.20 కిలోలు
- గ్యాస్ డెలివరీ బాయ్ విధిగా తమతో పాటు వేయిట్ మిషన్ తేవాల్సి ఉంది.
- సిలిండర్ ఇంటికి చేర్చాక ఆ రశీదులో ఉన్న ఫోన్ నంబర్లు, అడ్రస్ ప్రకారం ఉన్న సెల్ ఫోన్ నంబర్లు విడిగా రాసుకుని ఉంచడం మంచిది. ఏదైనా సిలిండర్, గ్యాస్ సంబంధమై సమస్యలు తలెత్తితే ముందుగా సంబంధిత ఏజన్సీ వారికి ఫోన్ చేయాలి. వారు స్పందించని పక్షంలో అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. అంతేగాని సొంత ప్రయోగాలు చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు.



హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాస్కర్‌గౌడ్

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

- చెట్టుపై నుంచి కిందపడిన గీత కార్మికుడు
- నడుము, వెన్నుపూస విరగడంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాస్కర్ గౌడ్
- తల, చేతులు తప్ప నడుం కింది భాగానికి స్పర్శలేదు
- ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ఆదుకోవాలని కుటుంబ సభ్యుల ఆవేదన

వర్గల్, జనవరి 1 : అసలే నిరుపేద కుటుంబం, ఆ కుటుంబానికి పుట్టెడు కష్టాలు, కష్టపడి చెమటోడ్చి పనిచేస్తేనే ఇంట్లో పూట గడిచే పరిస్థితి. అలాంటి కుటుంబానికి తీరని కష్టం వచ్చిపడింది. ఆ కుటంబం దేవుడిపై భారం వేసింది, ఆదుకునే వారి కోసం ఎదురుచూస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్ మండలం మైలారం గ్రామానికి చెందిన పుట్టగోని భాస్కర్ గౌడ్ (35). గీత కార్మికుడు, కుల వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్నాడు. అతనికి భార్య లత, పది సంవత్సరాల కొడుకు, ఏడు సంవత్సరాల కూతురు ఉన్నారు. గత డిసెంబర్ 26వ తేదీన మంగళవారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కల్లు గిస్తున్నాడు. ఈ క్రమంలో కాలు జారి చెట్టుపై నుంచి కింద పడ్డాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. నడుము, వెన్నుపూస విరిగి నడవలేని పరిస్థితి. దీంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు స్థానిక గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా భాస్కర్ గౌడ్‌ను ఆసుపత్రిలో చేర్పించిన నాటి నుంచి నేటి వరకు కదలలేని పరిస్థితి, నడుము వెన్నుపూస విరిగింది. తల, చేతులు తప్ప నడుము కింది భాగానికి స్పర్శలేదు. చికిత్స చేస్తున్న వైద్యులు భాస్కర్ పూర్తి స్థాయిలో కోలుకుంటాడని భరోసా ఇవ్వడంలేదు. దీంతో భాస్కర్ కుటుంబ సభ్యులు అయోమయంలో పడ్డారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆసుపత్రి వద్ద అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. తినడానికి తిండిలేని పరిస్థితిలో ఆసుపత్రి వద్ద పడరాని పాట్లు పడుతున్నారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ తమ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన భర్తకు మెరుగైన చికిత్స చేసినట్లయితే నయమవుతుందని భార్య లత, కొడుకు, కూతురుతో కలసి వేడుకుంటుంది. సీఎం కేసీఆర్ స్పందించి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని మైలారం గ్రామస్థులు కోరుతున్నారు.

నిజామాబాద్ జిల్లా జట్టు గెలుపు

- కామారెడ్డి జట్టుపై 16 పరుగుల తేడాతో విజయం



మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకుంటున్న మజీద్

సిద్దిపేట మునిసిపాలిటీ, జనవరి 1: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జరుగుతున్న జి. వెంకటస్వామి మెమోరియల్ టీ20 లీగ్ మ్యాచ్‌లో రెండో రోజు నిజామాబాద్ జిల్లా జట్టు గెలిచింది. కామారెడ్డి జట్టుతో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన కామారెడ్డి జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 131 పరుగులు మాత్రమే చేసింది. దీంతో 16 పరుగుల తేడాతో నిజామాబాద్ జట్టు విజయం సాధించింది. అంతకు ముందు క్రీడాకారులను జిల్లా వెల్ఫేరు అధికారి రాంరెడ్డి, మంత్రి ఓఎస్డీ బాల్‌రాజ్‌లు పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులకు క్రికెట్ దుస్తులను పంపిణీ చేశారు. మ్యాచ్‌ను సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మల్లిఖార్జున్ పర్యవేక్షించారు.

రాష్ట్రస్థాయి కరాటేలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

సంగారెడ్డి రూరల్, జనవరి 1 : కుంగ్‌ఫూ కరాటే రాష్ట్ర స్థాయి ఆల్ స్టైల్ ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీల్లో సంగారెడ్డికి చెందిన గ్రాండ్ మాస్టర్ ఎండీ. సాజిద్ విద్యార్థులు ఇరు రాష్ట్రాల విద్యార్థులతో తలబడి ఉత్తమ ప్రతిభను కనబరిచి బంగారు, వెండి పతకాలను సాధించారు. బ్లాక్ బెల్ట్ కేటగిరిలో ఎండీ. అజీమొద్దిన్, కలర్ బెల్ట్ కేటగిరిలో అండర్ 12 బాలుర విభాగంలో శ్యామ్, శివకుమార్‌లు బంగానే పతకాలు సాధించగా అజ్గర్ వెండి పతకాన్ని సాధించాడు. 12 సంవత్సరాలు పైబడిన కేటగిరిలో సాయికిరణ్, శంగుతానాజ్‌లు బంగారు పతకాలు సాధించగా, సాయికుమార్ వెండి పతకం సాధించారు. అండర్ 12లో బుశ్రానాజ్ బంగారు పతకాలు సాధించగా లక్ష్మి వెండి పతకాన్ని సాధించారు.

18 సంవత్సరాల కేటగిరిలో ఎండీ. ఉమర్, తనీష్, ఎండీ. అజ్గర్ బంగారు పతకాలు సాధించగా, ఇలియాజ్ వెండి పతకాన్ని సాధించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను గ్రాండ్ మాస్టర్ ఎండీ. సాజిద్ అభినందించారు. కార్యక్రమంలో మాస్టర్లు అశోక్, అజీముద్దిన్, సద్దామ్, అంజలి, కృష్ణ, శ్రీను, అజీస్, హసమ్ తదితరులు పాల్గొన్నారు.



కుంగ్‌ఫూ కరాటేలో విజేతగా నిలిచి బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు

గీతం హైదరాబాద్ ఈ డబ్ల్యూబీకి బెస్ట్ చాప్టర్ అవార్డు

పటాన్ చెరు రూరల్, జనవరి 1 : హైదరాబాద్‌లో చాప్టర్లు అన్నింటి లోకి ఇంజనీర్స్ విత్ అవుట్ బోర్డర్స్ (ఈడబ్ల్యూబీ) గీతం హైదరాబాద్ చాప్టర్ అత్యుత్తమమైనదిగా గుర్తిస్తూ అవార్డుతో పాటు వారు చేపట్ట బోయే బయోగ్యాస్ ప్లాంట్ ను రెండో అత్యుత్తమ ప్రాజెక్టుగా గుర్తిస్తూ రూ.15 వేల నగదు పురస్కారాన్ని అందజేశారు. హైదరాబాదులోని మల్లా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన అఖిల భారత సద స్సులో ఈ అవార్డు పురస్కారాలను అందజేసినట్టు అధ్యాపక సలహాదారు యజ్ఞదత్త ద్వివేది సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈడబ్ల్యూబీ ఇండియా బాధ్యులు డాక్టర్ భరత్ మహరాజ్, డాక్టర్ అశోక్ అగర్వాల్ పాల్గొన్న అఖిలభారత సదస్సులో గీతం చాప్టర్ ఈ గౌరవం దక్కినట్టు ఆయన తెలియజేశారు. జాతీయస్థాయి సదస్సును అత్యుత్తమ అవార్డుతో పాటు ద్వితీయ పురస్కారాన్ని పొందిన ఈ డబ్ల్యూబీ గీతం హైదరాబాద్ చాప్టర్ ప్రొఫెసర్ వీసీ ప్రొఫెసర్ ఎన్.శివప్ర సాద్, రెసిడెంట్ డైరెక్టర్ డి.వి.వి.యస్.విలియం ఆర్.వర్మ, జీహెచ్ బీఎస్, డీన్ అండ్ డైరె క్టర్ ప్రొఫెసర్ వై. లక్ష్మ ణకుమార్, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ ఫార్మసీ ప్రిన్స్ పాల్స్ సంజయ్, రామారావు, డాక్టర్ జి ఎస్ కుమార్‌లు అభినందించినట్లు ఆయన తెలిపారు.



ఈ డబ్ల్యూబీ విద్యార్థులతో గీతం అధికారులు

హెయిర్ స్టైల్‌లోనే 2018



2018వ సంవత్సరాన్ని తెలుపుతూ వినూత్నంగా తన జుట్టును కటింగ్ చేయించుకున్న బీహార్‌కు చెందిన చోటా

– చేగుంట